అక్టోబర్ 31న పైడితల్లి సిరిమానోత్సవం

- అక్టోబర్ 4న పందిర రాట

- ఉత్సవ తేదీలను ప్రకటించిన అసిస్టెంట్ కమిషనర్, ఈవో సుధారాణి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం, ఇలవేల్పు అయిన శ్రీపైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం అక్టోబర్ 31న నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ కమిషనర్, ఆలయ ఈవో కె.ఎల్. సుధారాణి తెలిపారు. అక్టోబర్ 4వ తేదీ ఉదయం 11.00 గంటలకు పందిర రాట వేయటంతో ఉత్సవాలకు అంకురార్పణ జరుగుతుందని పేర్కొన్నారు. స్థానిక పైడితల్లమ్మ వారి కల్యాణ మండపంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆలయ కమిటీ సభ్యుల సమక్షంలో పైడితల్లి ఉత్సవ తేదీలను ఆమె ప్రకటించారు. తిథి, వార నక్షత్రాలను అనుసరించి నిర్ణయించిన ముహూర్తం ప్రకారం అక్టోబర్ 15 నుంచి నవంబర్ 15వ తేదీ వరకు నెల రోజుల పాటు ఉత్సవాలు జరుగుతాయని వివరించారు. అక్టోబర్ 30న తొలేళ్ల ఉత్సవం ఉంటుందని, మరుసటి రోజు అక్టోబర్ 31న అంగరంగ వైభవంగా సిరిమానోత్సవం జరుగుతుందన్నారు. అలాగే నవంబర్ 7వ తేదీన పెద్దచెరువు వద్ద తెప్పోత్సవం, 14వ తేదీన ఉయ్యాల కంబాల ఉత్సవం ఉంటుందని వివరించారు. అక్టోబర్ 4వ తేదీ ఉదయం 8.00 గంటలకు చదురుగుడి వద్ద మండల దీక్షలు, అక్టోబర్ 25న అర్ధమండలి దీక్షలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. నవంబర్ 11వ తేదీ సాయంత్రం 5.30 గంటలకు వనం గుడి నుంచి కలశ జ్యోతి ఊరేగింపు ఉంటుందని వివరించారు. నవంబర్ 15న ఛండీహోమం, పూర్ణాహుతితో వనంగుడి వద్ద దీక్ష విరమణతో ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ అసిస్టెంట్ కమిషనర్, ఆలయ ఈవో కె.ఎల్. సుధారాణి పేర్కొన్నారు. సిరిమాను పూజారి బి. వెంటకరావు, వేదపండితులు రాజేశ్ బాబు, ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాల నిర్వహణ, ఇతర ఏర్పాట్ల గురించి వివరాలు వెల్లడించారు. అనంతరం అందరూ కలిసి ఉత్సవ తేదీలతో కూడిన గోడపత్రికను ఆవిష్కరించారు. సమావేశంలో సిరిమాను పూజారి బి. వెంకటరావు, వేద పండితులు తాతా రాజేశ్ బాబు, దూసి శివప్రసాద్, వి. నర్శింహమూర్తి, ట్రస్టు బోర్డు సభ్యులు పతివాడ వెంకటరావు, వెత్సా శ్రీనివాసరావు, గొర్లె ఉమ, ప్రత్యేక ఆహ్వానితులు ఎస్. అచ్చిరెడ్డి, గంధం లావణ్య, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతమైన సంఘీభావ యాత్ర

వేలాదిగా తరలివచ్చిన టీడీపీ శ్రేణులు

విశాలాంధ్ర-వేపాడ: టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువకులం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం శృంగవరపుకోట నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి ఆధ్వర్యంలో మండలంలోని పాటూరు టిడిపి సీనియర్ నాయకులు కమలాకర్ నివాసం వద్ద నుండి బద్దంలో గల ఉమా బ్రహ్మ లింగేశ్వర స్వామి ఆలయం వరకు సంఘీభావ పాదయాత్ర యాత్ర విజయవంతంగా సాగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి నాయకులు వేలాది సంఖ్యలో పాల్గొని సంఘీభావ పాదయాత్రను విజయవంతం చేశారు. ముందుగా పాటూరులోని అభయాంజనేయ స్వామిని దర్శించుకొని సంఘీభావ పాదయాత్రను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదు కోట్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సమస్యలను యువ గళం ప్రారంభించిన నాటి నుండి తెలుసుకుంటూ రానున్న 2024 ఎన్నికల్లో ప్రభుత్వం వచ్చాక నెరవేర్చే విధంగా 100 కిలోమీటర్లకు ఒక్కో హామీనిస్తూ శిలాఫలకం వేస్తామన్నారు. కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ పార్టీ పరిశీలకులు పీలా శ్రీనివాసరావు, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, వేపాడ మండల టిడిపి పార్టీ ఉపాధ్యక్షుడు పోతుల వెంకటరమణ,టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి,మాజీ ఎంపీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షురాలు దాసరి లక్ష్మి, మరియు నియోజకవర్గంలోని ఐదు మండలాల పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

వెలుగు యూనిట్లను పరిశీలించిన ఐఎఎస్‌ల బృందం

విశాలాంధ్ర-జామి: మండలంలోని వెలుగు శాఖ ద్వారా మహిళా సంఘాల సభ్యులకు పిఎంఎఫ్ఎంఇ, పిఎంఇజిపి పథకాల ద్వారా మంజూరైన యూనిట్లను యువ ఐఎఎస్‌ల బృందం గురువారం సందర్శించింది. మండల కేంద్రంలోని ఐస్‌క్రీం తయారీ ప్లాంట్‌ను, భీమసింగిలోని ఎంబ్రాయిడరీ డిజైన్ వర్క్ మిషన్ యూనిట్లును పరిశీలించిన ఐఎస్‌లు వాటి పనితీరు, రుణాలను ఏవిదంగా సద్వినియోగం చేసుకుంటున్నారో నిర్వాహకులను అడిగి తెలుసు కున్నారు. ఈబృందానికి వెలుగు ఎపిడి కె.సావిత్రి, డిపిఎం జయశ్రీ, ఎస్‌కోట ఏరియా కోఆర్డినేటర్ ఎం.ఆదయ్య, ఇవోపిఆర్‌డి కె.లక్ష్మితోపాటు స్థానిక ఎపిఎం మధుమహేష్‌లు రుణాలు మంజూరు, వాటి ఫలితాలపై వివరించారు.

సతివాడలో నాభూమి-నాదేశం

విశాలాంధ్ర-నెల్లిమర్ల: ఆజాది కా అమృత్ మహోత్సవాలలో భాగంగా నెల్లి మర్ల మండలం సతివాడ ఆదర్శ పాఠశాలలో నా భూమి నా దేశం కార్యక్రమం నిర్వహించారు. దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన దేశ నాయకులను స్మరించుకుని మొక్కలు నాటి పంచ ప్రాణ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పద్మలత, సర్పంచి రేవళ్ల శ్రీనివాసరావు, ఎంపీటీసి రెడ్డి సత్యనారాయణ, నాయకులు, త్రినాథ్, లక్ష్మణ పాల్గొన్నారు.

కోలగట్ల నివాసంలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి నివాసంలో గురువారం రక్షాబంధన్ వేడుకలు ఘనంగా జరిగాయి. నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి, కార్పొరేటర్ ఇసరపు రేవతి దేవి, పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ నాయ కులు, కార్యకర్తలు, హిజ్రాలు పెద్దఎత్తున తరలివచ్చి కోలగట్లకు రాఖీ కట్టి తిలకం దిద్దారు. రక్షాబంధన్ సందర్భంగా తన మీద అభిమానంతో రాఖీ కట్టిన సోదరీమణులందరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

ఇందిరమ్మ కాలనీ ఆక్రమణపై, అమ్మి గారి కోనేరు గట్టు అక్రమ నిర్మాణాలపై దర్యాప్తు చేపట్టాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి డిమాండ్

విశాలాంధ్ర-బొబ్బిలి : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అవినీతి రహిత పాలన ప్రజలకు అందిస్తున్నామని భాకాలు ఊదుతున్న ఆచరణలో అందుకు విరుద్ధంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొంతమంది రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఆక్రమాలకు పాల్పడుతున్నారని సిపిఐ ఆరోపించింది. పట్టణంలో పరిధి లో ఉన్నటువంటి ఇందిరమ్మ కాలనీ, అమ్మి గారి కోనేరు గట్టు ల పై జరుగుతున్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమణల వెనుక స్థానిక ఎమ్మెల్యే శంబంగి చిన్న అప్పలనాయుడు హస్తం ఉందని ఎమ్మెల్యే అండదండలు చూసుకునే ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ఆరోపించారు. గురువారం విలేకరుల సమావేశంలో ఒమ్మి మాట్లాడుతూ ఇందిరమ్మ కాలనీలో నిబంధనలకు విరుద్ధంగా బినామీ పట్టాలు కొంతమంది రెవెన్యూ సిబ్బంది అండదండలతో సంపాదించి లక్షల రూపాయలకు ఇండ్ల పట్టాలు అమ్ముకున్నారని, ఖాళీ స్థలాలలో వీఆర్వోల అండతో నకిలీ పట్టాలు సృష్టించి వాటిపై పునాదులు వేయించి లక్షలాది రూపాయలకు అమ్ముకుంటున్నారని సిపిఐ పార్టీ రెవెన్యూ యంత్రాంగానికి మున్సిపల్ యంత్రాంగానికి ప్రస్తుత ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు కి విన్నవించుకోవడం జరిగిందని అక్రమాలపైన ప్రత్యేక దర్యాప్తు చేయాలని సంబంధిత రెవిన్యూ మున్సిపల్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని దర్యాప్తు కూడా చేశారని దర్యాప్తు చేసిన నివేదికలో ఏం చేశారో వారి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కొన్ని నెలల కిందట ఇందిరమ్మ కాలనీలో అధికార పార్టీ నాయకుడికిచెందిన కొంతమంది బయట ప్రాంతాల నుండి వచ్చిన ఇందిరమ్మ కాలనీలో అక్రమ ఇళ్ల నిర్మాణాలు చేపడుతున్నారనీ. అధికార ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొంతమంది కౌన్సిలర్లు ఎమ్మెల్యే శంబంగి దృష్టికి తీసుకెళ్లడం దీనికి స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ యంత్రంగానే రంగంలో దించి కొన్ని ఆక్రమ పునాదులను తొలగించారని అన్నారు. ఈ మధ్యన అధికార పార్టీకి సంబంధించిన మున్సిపల్ చైర్మన్ వర్గం. ఎమ్మెల్యే వర్గం ఒక్కటవ్వడంతో ఇందిరమ్మ కాలనీలో తొలగించిన పునాదులపై మరల ఆక్రమణదారులు మరల అనుమతి లేని స్థలాల్లో ఇళ్ల నిర్మాలు ఏ విధంగా చేపడతారని ప్రశ్నించారు.వైయస్ జగన్మోహన్ రెడ్డి నా ప్రభుత్వంలో ఎక్కడ అవినీతి లేదని స్టేజీలపై ఊకదంపుడు ప్రసంగాలు చేస్తున్న జగన్‌కి బొబ్బిలి నియోజకవర్గంలో ప్రభుత్వ చెరువులు ప్రభుత్వ స్థలాలు కబ్జాలు జరుగుతున్న సంబం ధిత రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఏం చేస్తున్నారని జరుగుతున్న అవినీతి కనిపించడం లేదా? అని విమర్శించారు. మున్సిపల్ మరియు రెవెన్యూ యంత్రాంగం. అధికార పార్టీ నాయకులకు వత్తాసు పలుకుతూ మున్సిపల్ రెవిన్యూ అధికారులు విధులు నిర్వర్తి స్తున్నారని ఆక్రమణలు తొలగించడంలో పూర్తిగా విఫలం చెందారని ఆరోపించారు. ఇందిరమ్మ కాలనీలో జరుగు తున్న ఇళ్ల పట్టాల అవినీతిపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో రసాభాస చేయడంతో చర్చించడం చూస్తే అధికారులు ఏ విధంగా అధికార పార్టీ నాయకులకు పనిచేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఇప్పటికైనా సంబంధిత రెవెన్యూ మున్సిపల్ అధికారులు ఇందిరమ్మ కాలనీ, అమ్మి గారి కోనేరు గట్టుపై వాల్టా చట్టంకు నిబంధనలకు విరుద్ధంగా ఇండ్ల నిర్మాణంలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలు నిలుపుదల చేయాలని దర్యాప్తు చేయాలని రెవిన్యూ డివిజనల్ అధికారి శేష శైలజ ఆదేశించిన ఆదేశాలు కూడా సంబంధిత రెవెన్యూ, మున్సిపల్ అధికారులు అమలుచేయకపోవడం దుర్మార్గపు చర్యలు అన్నారు. ప్రభుత్వ అధికారులు విధులు రాజకీయ నాయకులు చేస్తున్నారా లేదా ప్రభుత్వ విధులు నిర్వర్తిస్తున్నారా.? ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బొబ్బిలి పట్టణంలో జరుగుతున్న ఇందిరమ్మ కాలనీ నకిలీ నిబంధనకు విరుద్ధంగా ఇచ్చిన పట్టాల పైన, పట్టణం అమ్మగారి కోనేరు గట్టు పై ఆంధ్రప్రదేశ్ వాల్టా చట్టం 2002 నిబంధనలకు విరుద్ధంగా చెరువుగట్టు పైన అక్రమ నిర్మాణాలు చేపడుతున్న ఇండ్ల పైన సంబంధిత జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టాని లేనిపక్షంలో ఎమ్మెల్యే శంబంగి వెంకట చిన్న అప్పలనాయుడు కార్యాలయం ముందు ఆందోళన చేపట్టి ముట్టడి చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కోట అప్పన్న స్థానిక నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

విశాలాంధ్ర-చీపురుపల్లి: స్నేహితుడి పెళ్లికి వచ్చి తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదం లో పెదలింగలవలసకు చెందిన వ్యక్తి బుధవా రం రాత్రి మరణించాడు. ఈ మేరకు చీపురుపల్లి యస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అతివేగం నిర్లక్ష్యమే ఈ ప్రమాదానికి కారణమని బంధువులు తెలిపారు.

మహిళా మార్టును సందర్శించిన ట్రైనీ ఐఏఎస్ ల బృందం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: ఎస్.కోట పట్టణంలో పొదుపు సంఘాల మహిళలు నిర్వహిస్తున్న మహిళా మార్టును ముస్సోరి లో శిక్షణ పొందుతున్న ఐఏఎస్ అధికారులు పూజ మీనా, సొలయంకి నయన్, జయంతి లాల్ రాహుల్, శ్రీనివాస నయన్, గౌతమ్, అంజనా కృష్ణ, ఈసంత్ సిన్హా తదితరులు గురువారం సందర్శించారు. మహిళా మార్ట్ నిర్వహణ బాగుందని ట్రైనీ ఐఏఎస్ లు నిర్వాహకులను అభినందించారు. ట్రైనీ ఐఏఎస్ ల వెంట అసిస్టెంట్ పీడీసావిత్రి, డీపీఎం జయశ్రీ, ఏసీ ఆదయ్య, ఏపీఎం సురేష్, సీసీ ఎర్రినాయుడు, వీఓఏ శ్రీలక్ష్మి, డిజిటల్ అసిస్టెంట్ నరేంద్ర ఉన్నారు.

నైతికంగా దెబ్బతీయాలనే ఆరోపణలు

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-విజయనగరం: ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబు నాయుడు, ఒక పత్రిక తమ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే అసత్య ఆరోపణలు చేస్తున్నారని ప్రచురిస్తు న్నారని..పత్రికలో వచ్చిన వార్త పూర్తిగా అవాస్తవమని వారు చేస్తున్న ఆరోపణలను ఖండించారు. దేశంలోనే అత్యున్నత విచారణ సంస్థ ఎన్ఐఏ దర్యాప్తును తప్పుదోవ పట్టిస్తూ.. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పై ఎల్లో మీడియా, చంద్రబాబు నాయుడు బురద చల్లే ప్రయత్నంలో భాగంగానే ఇటువంటి కథనాలు ప్రచురిస్తున్నారని.. మమ్మల్ని నైతికంగా దెబ్బతీయాలని ముఖ్య ఉద్దేశంతో ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన తెలిపారు.వారి చర్యల వల్ల తాము రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తామన్నారు. విష ప్రచారాలకు..తాము బెదరమని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో మరెన్నో నిరాధారమైన ఆరోపణలు చేస్తారని ప్రజలందరూ గమనించాలని కోరారు. ఆనాడు రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి నిందితుడు శ్రీనివాస్ విడుదలైన సమయంలో ఒక ఛానల్ కి ఇచ్చిన ఇంటర్వ్యూ వీడియోని మీడియాకు చూపిస్తూ.. అదే రోజు ఆ న్యాయవాది నిందితుడు పక్కనే ఉన్నారు.. ఆరోజు ఎందుకు ఈ విషయాలు చెప్పలేదని మజ్జి శ్రీనివాసరావు ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పై జరిగిన హత్య యత్నం కేసులో పూర్తి వాస్తవాలు రాష్ట్ర , జిల్లా ప్రజలకు తెలుసన్నారు. కేవలం ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల సమయంలో నాయకులపై బురద చల్లి నైతికంగా వారిని దెబ్బతీయాలనే ముఖ్య ఉద్దేశంతోనే ఇటువంటి కార్యక్రమాలకు వారు శ్రీకారం చుట్టారని రాబోయే రోజుల్లో ఈ జిల్లాకి చంద్రబాబు నాయుడు గారు విచ్చేసినప్పుడు ఈ వార్తను ఆధారంగా చేసుకుని తన పర్యటన ఉండబోతుందని గతంలో తన ముఖ్యమంత్రిగా ఉండగా ఈ ప్రాంతానికి ఏమీ చేయలేదు కనుకనే నేడు ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తున్న మాపై ఇటువంటి నీచ రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. నిరాధారమైన ఆరోపణలపై సరైన సమయంలో తగిన చర్యలు చేపడతామని తెలిపారు.

ప్రభుత్వ భవనాలను త్వరితగతిన పూర్తిచేయాలి

కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశం

విశాలాంధ్ర -గరివిడి: మండలంలో మందిర వలస, కాపుసంభాం గ్రామాలను గురు వారం కలెక్టర్ నాగలక్ష్మి పర్యటించారు. ఈ సందర్భం గా ఆమె నిర్మాణంలో ఉన్న పలు ప్రభుత్వ భవనాలను పరిశీలించారు. ఈ క్రమంలో ఇంజనీరింగ్ అధికారులకు రైతు భరోసాకేంద్రాలను, వెల్నెస్ సెంటర్లను, సచివాలయాలను నాణ్యతగా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. జి.ఇ.ఆర్ ప్రోగ్రాం పై పలు సూచనలు చేసారు. ఈ క్రాప్, పిఎం కిసన్ రిజిస్ట్రేషన్లను వేగవంతంచేయాలని అధికారులను సూచించారు. పర్యటనలో ఎంపీడీఓ భాస్కరావు, పంచాయతీరాజ్ ఉపకార్యనిర్వాహక ఇంజనీర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గంట్యాడలో రెండు ఆలయాల్లో చోరీకి విఫలయత్నం

విశాలాంధ్ర-గంట్యాడ: మండల కేంద్రమైన గంట్యాడ లో గల అభయాంజనేయ స్వామి ఆలయం, ఎల్లారమ్మ తల్లి ఆలయంలో హుండీ చోరీకి దుండగులు ప్రయత్నించారు. అభయాంజనేయ స్వామి ఆలయంలోని హుండీని పగలగొట్టి అనంతరం ఎల్లారమ్మ తల్లి ఆలయంలో ఉండి నీ పగలగొట్టేందుకు ప్రయత్నం చేసి విఫలం అయ్యారు. దీంతో ఆలయ పర్యవేక్షకులు ఇచ్చిన ఫిర్యాదుమేరకు గంట్యాడ ఎస్సై కిరణ్‌కుమార్ నాయుడు కేసు నమోదు చేసిన నిందితుల జాడలను గుర్తించేందుకు క్లోజ్ టీంను రంగంలోనికి దింపారు.

వరకట్న వేధింపులకు ముగ్గురికి

రెండేళ్ల జైలు, 3వేల చొప్పున జరిమానా

విశాలాంధ్ర-బొబ్బిలి: పట్టణంలో 2017వ సంవత్సరం మే 28న బొబ్బిలి పట్టణం తారకరామా కాలనీలో గుంట పైడితల్లి అలియాస్ రమ, 24 సంవత్సరాలు అనే మహిళ అత్తవారింటి వరకట్న వేధింపులు భరించలేక ఉరి వేసుకుని మృతి చెందిన ఘటనలో, మృతురాలి తల్లి అయినటువంటి ములగపాటి లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొబ్బిలి పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 159/2017 యూఎస్ 304-బి రెడ్ విల్ 34 ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసి, విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు .అనంతరం విచారణ చేపట్టిన ఎ.ఎస్.జె కోర్టు వారూ సాక్షులను విచారించి, నేరం నిరూపణ కావడంతో, నేడు అనగా ఈనెల 31న సబ్ జడ్జ్ మరియు సీనియర్ సివిల్ జడ్జ్ అయినటువంటి టి. వాసుదేవన్ కేసులో ముద్దాయిలైనటువంటి 1. గుంట శివ, 2.గుంట గంగమ్మ 3.కొండ ఉమాదేవి అను వారికి, ఒక్కొక్కరికి రెండు సంవత్సరాల సాధారణ శిక్ష మరియు 3 వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు పట్టటణ సి నాగేశ్వరరావు విలేకరులకు తెలిపారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయండి : నాబార్డ్ డీడీఎం

విశాలాంధ్ర-తెర్లాం/బాడంగి: పశువుల వసతిగృహం పనుల ను త్వరగా పూర్తిచేయాలని నాబార్డ్ డిడియం నాగార్జున ఏఎంసీ కాంట్రాక్టు తెలిపారు. గురువారం మండలంలో గల వీరసాగరం గ్రామంలో పశువుల వసతిగృహం యొక్క పనులను డిడిఎం టి నాగార్జున మరియు పశుసంవర్ధక శాఖ జేడీ విశ్వేశ్వరరావు, డిడి నీలయ్య ఏడి వేణుమాధవ్ ఈ వసతి గృహాన్ని అకస్మాత్తుగా పనులను పరిశీలించారు. నాబార్డ్ డిడి యం నాగార్జున మాట్లాడుతూ పనుల నాణ్యతలో ఎటువంటి లోపాలు రాకుండా చూడాలని ప్రణాళిక ప్రకారం పశువుల వసతిగృహం నిర్మాణం చేపట్టాలని పనులు చేస్తున్న వారికి సూచించారు. జెడి విశ్వేశ్వర మాట్లాడుతూ పశువులు వసతిగృహంలో నిర్మాణ సమయంలో ఎటువంటి జాప్యం జరగకుండా త్వరగా పనులు పూర్తి చేయాలని పనిచేస్తున్న వారికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో దీక్ష మహిళా వెల్ఫేర్ సొసైటీ సీఈఓ ఎల్ శాంతి గ్రామ ఉపసర్పంచ్ కే హరి గ్రామ పెద్దలు పలు రైతులు పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం

టీడీపీ ఆధ్వర్యంలో పాదయాత్రకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-పార్వతీపురం: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ చేస్తున్న యువగళం పాదయాత్ర గురువారం నాటికి 200రోజులు పూర్తయిన సందర్భంగా యువగళం పాదయాత్రకు సంఘీభావంగా స్థానిక వెంకంపేట గోలీలనుండి ఎం ఆర్ నగరం వరకు మూడు కిలోమీటర్లు టీడీపీనేతలు, అభిమానులు, మహిళలు, కార్యకర్తలు టీడీపీ జెండాలు పట్టుకుని పాదయాత్రను నియోజకవర్గ ఇంచార్జి బోనెల విజయ్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు.తెలిపారు.ఉత్సాహంగా టిడిపికు మద్దతుగా నినాదాలు చేస్తూ నిర్వహించిన పాదయాత్రకు అనూహ్య స్పందన వచ్చింది. మహిళలకు ఉచిత ఆర్టీసీప్రయాణం, పేదకుటుంబానికి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితం, నిరుద్యోగ భృతి కింద 3వేలరూపాయలు ఆర్థిక సాయం, ప్రతిఇంటికి ఉచితకొళాయి సదుపాయం,ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు దాటిన ప్రతి మహిళకి నెలకి 15 వందల ఆర్థికసాయం,అన్నదాత పథకం కింద ప్రతి రైతుకి సంవత్సరానికి 20వేల రూపాయలు ఆర్థికసాయం, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుకుంటే అంతమందికి రూ.15 వేలు ఆర్థిక సాయం,యువగలం పథకం కింద 20 లక్షల ఉద్యోగ కల్పన, టీడీపీ కొత్తగా ప్రకటన చేసిన మ్యానీఫెస్టో కార్య క్రమాలపై నియోజకవర్గ ఇంచార్జి విజయ్ చంద్ర వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్,మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డి.శ్రీదేవి, నియోజకవర్గ నేతలు గర్భాపు ఉదయభాను, గొట్టాపు వెంకటనాయుడు, రెడ్డి శ్రీనివాసరావు, బార్నాల సీతారాం, మూడు మండలాల టిడిపి అధ్యక్ష కార్యదర్శులు దొగ్గ మోహన్, బోను దేవిచంద్రమౌళి, జాగాన రవి,కొల్లి తిరుపతిరావు, రౌతు వేణుగోపాల నాయుడు, పి.రవికుమార్, పెంకి వేణుగోపాలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ 200 పాదయాత్ర కు టిడిపి శ్రేణుల సంఘీభావ యాత్ర

పోలీట్ బ్యూరో సభ్యురాలు సంధ్యారాణి

విశాలాంధ్ర-సాలూరు టౌన్: యువగళం పాద యాత్ర 200రోజులు పూర్తిచేసుకున్న సందర్భంగా సంఘీభావ పాదయాత్ర చేస్తున్నామని టిడిపి పోలీట్ బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి తెలిపారు. గురువారం సాలూరు పట్టణం సంధ్యారాణి,ఆర్.పి.భంజ్ దేవ్ ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులతో సాలూరు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుంచి సంఘీభావ పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారా లోకేష్ పాదయాత్ర చేపట్టి నేటికీ 200 రోజులు పూర్తి కావస్తుందని తెలిపారు. వారికి సంఘీభావ గా గురువారం సాలూరులో పాదయాత్ర ఆర్టీసీ కాంప్లెక్సు నుండి మున్సిపల్ కార్యాలయం నుంచి ఎమ్మార్వో కార్యాలయం నుంచి కన్యకాపరమేశ్వరి ఆలయం- డీలక్స్ సెంటర్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అలా అర్పించారు. కోటవీధి జంక్షన్ నుంచి మెంటాడవీధి రామమందిరం వరకూ పాదయాత్ర చేపట్టారు.అనంతరం మెంటాడవీధి కళ్యాణ మండపంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లతో సమా వేశాన్ని నిర్వహించడం జరిగింది అని అన్నారు.

కురుపాం: తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి యువ నాయకులు నారా లోకేష్ చేపడుతున్న యువగళం పాదయాత్ర ప్రారంభించి 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా పాదయాత్రకు సంఘీభావంగా స్థానిక ఆంజనేయ స్వామి ఆలయం నుండి మంతిన వలస వరకు కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి తోయక జగదీశ్వరి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులతో కలిసి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా తోయక జగదీశ్వరి మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో ఇదే రీతిలో తెలుగుదేశం పార్టీకి మరింత ఆదరణతో పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని అన్నారు. ఎంతో రాజకీయ అనుభవం కలిగిన ఎంతో ముందు చూపు కలిగిన నాయకులు తెలుగుదేశం పార్టీ అధినేత గౌరవ చంద్రబాబునాయుడు గారిని మరలా ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని ఇక ఎన్నికలే తరువాయి అని ఆమె అన్నారు.ఈకార్యక్రమంలో నాయకులు రమణకుమార్ ,డొంకాడ రామకృష్ణ, కెవి కొండయ్య, పి.వెంకట నాయుడు, ఎన్.క్రిష్ణబాబు, బొంగు సురేష్ వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

వాడ వాడలా ఘనంగా జరిగిన రక్షా బంధన్

విశాలాంధ్ర-సీతానగరం: అన్నా-చెల్లెల్ల, అక్కా-తమ్ముళ్ల బాంధవ్యానికి ప్రతీకగా, ఆప్యాయత అనురాగాలకు తీపి గుర్తుగా, ఒకరిమేలు రక్షణను మరొకరు కాంక్షించే కార్యక్రమంగా రక్షాబంధన్ కార్యక్రమంను గురువారం వాడ వాడలా ఘనంగా నిర్వహించారు. అన్నయ్య లేదా తమ్ముడు అక్కా లేదా చెల్లెలికి రాఖీకట్టి మనస్ఫూర్తిగా ఆశీర్వదించడం, ఆశీస్సులను తీసుకోవడం రక్షా బంధన్ ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.విద్యాసంస్థలలో,కార్యాలయాల్లో, ఇల్లలో, వాడ వాడలా ఇలాఅన్నిచోట్ల ఆనందంగా అన్నా చెల్లెలు, అక్కాతమ్ముడు బంధాన్ని ఈరోజు గర్వంగా చెప్పుకునే రోజుగా భావిస్తారు.రాఖీ పౌర్ణమినాడు దీన్ని జరుపు కుంటారు. మార్కెట్లో రాఖీలకు గిరాకీ కూడా పెరిగింది. గెద్దలుప్పి కూడలిలో కృషి విద్యా సంస్థలో విద్యార్థినీ విద్యార్థులు రక్షా బంధన్ ప్రత్యేక కార్యక్రమంగా నిర్వహించారు.

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా సంతకాల సేకరణ

విశాలాంధ్ర-కురుపాం : కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గురువారం కురుపాం వారపు సంతలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, మండల కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు తో కలిసి పెంచిన గ్యాస్, విద్యుత్, నిత్యవసర సరుకులు ధరలపై ప్రచారం నిర్వహించి సంతకాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాల వలన ధరలు విపరీతంగా పెరిగాయని వీటికి రాష్ట్రంలో ఉన్న మూడు పార్టీలు వ్యతిరేకించడం లేదని విద్యుత్ చార్జీలు ట్రూ అప్ చార్జీల పేరుతో ప్రతి నెలా పెంచుతున్నరని మోడీ అన్నారు. ప్రజంతా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని సెప్టెంబర్ 1న సచివాలయం వద్ద వినతి పత్రం అందజేస్తామని, సెప్టెంబర్ 4న మండల తహిసిల్దార్ కార్యాలయాల వద్ద జరిగే ధర్నా చేపడతామని ఈ కార్యక్రమానికి ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు ఎన్ సింహాచలం, గౌరీశ్వర తదితరులు పాల్గొన్నారు.

నాటుసారా రవాణాపై దాడులు

ద్విచక్ర వాహనం స్వాధీనం

ఇద్దరు అరెస్ట్, మరో ఇద్దరిపై కేసు నమోదు

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్ : పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అడిషనల్ ఎస్పీ దిలీప్ కిరణ్ ఆదేశాల మేరకు ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ యల్. ఉపేంద్ర ఆధ్వర్యంలో ఒడిషా రాష్ట్రం నుండి ఆంధ్రా ప్రాంతానికి నాటుసారా రవాణా అవుతుందనే సమాచారంతో పార్వతీపురం మండలం ములగ గ్రామ సమీపంలో దాడి చేసి 80 లీటర్ల నాటుసారాతో పాటు ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి పార్వతీపురం మండలం తాన్నవలస గ్రామానికి చెందిన మండంగి చిన్నారావును అదుపులోకి తీసుకుని అరెస్టు చేసినట్లు, అలాగే పార్వతీపురం మండలం కృష్ణపల్లి గ్రామ సమీపంలో 160 లీటర్ల నాటుసారాతో పాటు ఒక ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేసి మున్సిపాలిటీలోని పాతరెల్లివీదికి చెందిన రాయిపల్లి జెన్నును అరెస్టు చేసి, నాటుసారా కేసులకు సంబంధించిన మరో ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్ఈబి ఇన్ స్పెక్టర్ ఉపేంద్ర తెలిపారు. ఈ దాడుల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఇన్ స్పెక్టర్ ఎల్. ఉపేంద్ర, ఎస్ఐ వివి రమణ, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ సిబ్బంది పాల్గొన్నారు.

పూతికవలసలో ట్రైనీ ఐఏఎస్ ల పర్యటన

విశాలాంధ్ర-సీతంపేట: పూతికవలస గ్రామంలో ట్రైనీ ఐఏఎస్ అధికారులు పర్యటించారు. ఈ సంధర్భంగా ప్రభుత్వం కల్పిస్తున్న ముఖ్య పథకాల ద్వారా ప్రజలకు అందుతున్న ప్రయోజనం మరియు ఆ పథకాల వల్ల ప్రజలు ఎంతమేర సంతృప్తిగా ఉన్నారు వంటి విషయాలపై గ్రామంలోని పెద్దలు, యువకులతో మాట్లాడారు. అదే విధంగా గిరిజనుల కోసం ప్రవేశపెడుతున్న అభివృద్ధి పథకాల వల్ల కలిగే లబ్ధి, ఆయా పథకాలు మారుమూల గిరిజన గ్రామాల ప్రజలకు ఎంతమేర చేరువ అవుతున్నాయి వంటి అంశాలపై గ్రామస్థులతో చర్చించారు. ఈ సంధర్భంగా గ్రామం మొత్తాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీడీ రమణ, లైజనింగ్ అధికారులు మంగవేణి, కోటిబాబు ఇతర అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మెడిసిన్ విద్యార్థిని కి ఆర్థిక సహాయం అందించిన పిఓ



విశాలాంధ్ర-కురుపాం: కురుపాం మండలం నీలకంఠాపురం పంచాయతీ చింతమాను గూడ గిరిజన గ్రామానికి చెందిన మండంగి సోనియా ఎంబిబిఎస్ ఫ్రీ సీటు గంగరాయ కాలేజ్ కాకినాడలో వచ్చిన సందర్భంగా పిఓ విష్ణుచరణ్ 50 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు ఈమె తండ్రి తాపీ మేస్త్రి గా పని చేస్తు జీవనం సాగిస్తున్నారు. ఈకార్యక్రమంలో డిడి కె.శ్రీనివాస్ ,సర్పంచ్ ఎ.మన్మధ రావు తదితరులు పాల్గొన్నారు

కంటి ఆరోగ్య సంరక్షణపై అవగాహన



విశాలాంధ్ర-బెలగాం : "సర్వేంద్రియానం నయనం ప్రధానం" ఈ సృష్టిలో మానవునికి అన్నిటికంటే అపురూపమైనది, ప్రాధాన్యత కలది దృష్టి. కంటి వెలుగు లేకపోవడం అనేది ఒక శాపం. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి ఆరోగ్యం సంరక్షణపై అవగాహన పెంపొందించుకోవాలని, ముఖ్యంగా కార్నియా అంధత్వం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి నేత్రదానం చేయడానికి ముందుకు రావాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు ఈ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు ప్రకారం అంధత్వ కేసుల్లో 5 శాతం కార్నియా అంధత్వం ఆక్రమించి ఉన్నదని తెలుపుతుందన్నారు. మనదేశంలో 68 లక్షల మంది ఒకటి లేదా రెండు కళ్ళలో కార్నియా అంధత్వంతో బాధపడుతున్నట్లు, వీరిలో 10 లక్షల మంది రెండు కళ్ళు కూడా కార్నియా అంధత్వం వలన పూర్తిగా దృష్టి కోల్పోయారని తెలిపారు. వీరిలో ఎక్కువ మంది చిన్నారులు గాయాలు బారిన పడటం, కంటిలో రసాయనాలు లేదా ఇతర దుమ్ము, ధూళి పడడం వలన, వ్యవసాయం చేసే వారిలో వరి రేకు, చెరుకు రేకు కంటికి తగిలినప్పుడు సకాలంలో సరైన చికిత్స పొందక పోవడం వలన, నిర్లక్ష్యం చేయడం వల్ల శాశ్వతంగా అంధత్వం పొందుతున్నారని నేత్రదానానికి వయసు, కులం మతం లింగ భేదం లేకుండా అందరూ కూడా నేత్రదానం చేయవచ్చని రక్తపోటు, చక్కెర వ్యాధి కలవారు, ఆస్తమా కలవారు కూడా నేత్ర దానం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ అధికారి డాక్టర్ సుకుమార్ బాబు మాట్లాడుతూ జిల్లాలో నేత్ర వైద్యాధికారులు, నేత్ర సహాయకుల ద్వారా నిర్వహిస్తున్న వైఎస్సార్ కంటి వెలుగు శిబిరాల్లో నేత్రదానంపై అవగాహన సదస్సులు, ర్యాలీలు కార్యక్రమం నిర్వహిస్తున్నామని "38వ నేత్రదాన పక్షోత్సవాలు- ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8 వరకు" జరగనున్నట్లు తెలిపారు. జిల్లా కంటి వెలుగు సెల్ నేత్ర వైద్య అధికారి నగేష్ రెడ్డి మాట్లాడుతూ నేత్ర దానం చేయాలంటే ఎక్కడ సంప్రదించాలి తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీవో గా ఎంపికైన మనోహర్ కు అభినందనలు



విశాలాంధ్ర-సాలూరు టౌన్: ఆర్డీవోగా ఎంపికైన గోపిశెట్టి మనోహర్‌కు మరిన్ని ఉన్నత శిఖరానికి చేరుకోవాలని మీకై..మేము వెల్ఫేర్ అసోసి యేషన్ కోరింది. గురువారం సాలూరు పట్టణం లో గ్రూప్-1 పరీక్షలో ఫలితాలు సాధించి ఆర్టీవో గా నియమితులైన సాలూరు వాసి మనోహర్ కు మీకై..మేము వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఇప్పిలి దిలిప్ కుమార్ ఆధ్వర్యంలో గ్రూప్ సభ్యులతో కలిసి సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ గ్రూప్-1 ఫలితాలు సాధించి సాలూరు ను రాష్ట్ర వ్యాప్తంగా మారు మోగేలా చేసిన ఘనత మీదేనని హితవు పలికారు. కార్యక్రమంలో వసంత కుమార్, జి.శివ, ఉమాశంకర్,పుష్ప, డాక్టర్.అరిశెట్టి ఇందుమణి (యోగ మాత), బి.ప్రకాష్, సాయి లక్ష్మి, జగదీష్,శీను పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి.. అవార్డులు అందుకోండి



- గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి,

ఉత్తరాంధ్ర ప్రత్యేక అధికారి మహమ్మద్ దివాన్ మైదీన్

- మన్యం జిల్లాలో ప్రగతి పట్ల ప్రశంసలు

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో పేదలందరికీ ఇళ్ళ నిర్మాణం పూర్తిచేసి, అవార్డు లు అందుకోవాలని గృహ నిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి, ఉత్తరాంధ్ర ప్రత్యేక అధికారి మహమ్మద్ దివాన్ మైదీన్ అన్నారు. మన్యం జిల్లా పర్యటనకు విచ్చేసిన ప్రత్యేక కార్యదర్శి గృహనిర్మాణ సంస్థ అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇంజినీరింగ్ సహాయకులు, సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో గృహ నిర్మాణాలలో ఉత్తమ రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ ఉందన్నారు. 2020 సంవత్సరంలో దేశంలో రెండవఉత్తమ రాష్ట్రంగా నిలచి కేంద్ర ప్రభుత్వ ప్రశంసలు అందుకుందని తెలిపారు. ఈఏడాది ఇప్పటికే 5 లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేసుకున్నామని, డిసెంబరు నాటికి అదనంగా 5 లక్షల గృహాల నిర్మాణం పూర్తి చేయడం లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని వివరించారు. పెద్ద ఎత్తున సాగుతున్న గృహ నిర్మాణాలలో అవార్డుల సాధనకు ప్రయత్నించాలని ఆయన సూచించారు. ప్రభుత్వం గృహ నిర్మాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన చెప్పారు. దేశంలో 50 లక్షల ఇళ్లు మంజూరు చేయగా రాష్ట్రానికే 21 లక్షలు మంజూరు అయ్యాయని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో రూ.50 వేల కోట్ల విలువ గల ప్రభుత్వ భూమిలో ఇళ్ళ స్థలాలు మంజూరు చేయడమే కాక రూ.15 వేల కోట్లను ఖర్చు చేసి ప్రవేటు భూములను కొనుగోలు చేసి స్థలాలు మంజూరు చేశారని ఆయన తెలిపారు. ప్రతి ఏడాది ఇళ్ల నిర్మాణానికి రూ.15 వేల కోట్లను ఖర్చు చేయడం జరుగుతోందని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాలనీలలో రూ.1.46 లక్షల కోట్ల విలువ గల పనులు జరుగుతున్నాయని ఆయన అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో ప్రగతి బాగుందని ప్రశంసించారు. జిల్లాలో మంజూరు అయిన అన్ని గృహాలు త్వరగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి రూ.12 వేలు, ఉపాధి హామీ పథకం క్రింద 90 రోజుల పని దినాలు - దీని ద్వారా రూ.23 వేల వరకు అందుతుందన్నారు. గృహాల నిర్మాణ స్థాయి మారడం మాత్రమే కాదని, ఇళ్ల నిర్మాణం పూర్తి చేయడం, అన్ని మౌలిక సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ప్రతి కాలనీలో ఇంకుడు గుంతలు ఉండాలని, 25 గృహాలు దాటి ఉన్న కాలనీలకు అర్చ్ ల నిర్మాణం ఉండాలని ఆయన తెలిపారు. బిల్లులను నిర్దేశిత సమయంలో అప్ లోడ్ చేయాలని స్పష్టం చేశారు. ఇంజినీరింగ్ సహాయకులు పనులపై శ్రద్ద వహించాలని, సహాయ ఇంజినీర్లు బాధ్యతతో పర్యవేక్షణ చేయాలని సూచించారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వస్తున్న అర్జీల పరిష్కారంలో శ్రద్ద తీసుకోవాలనిఆదేశించారు. పి.ఎం.ఏ.వై గ్రామీన్ కు ముందస్తుగానే రూ.40 వేలు అందించడం జరుగుతుందని ఆయన చెప్పారు. ప్రగతిలో వెనుకబడిన మండలాలు నిర్మాణాలు వేగవంతం చేయాలని సూచించారు. ఇంజినీరింగ్ సహాయకులు ప్రగతి వేగం పెంచాలని అన్నారు. లబ్ధిదారులను ప్రేరేపించి నిర్మాణాలు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ ఇళ్ళ నిర్మాణాలలో రాష్ట్రంలో 4వ స్థానంలో ఉన్నామని చెప్పారు. జిల్లాలో మొత్తం మంజూరు చేసిన గృహాలు 27142 కాగా 23805 గృహాల నిర్మాణం చేపట్టడం జరిగిందని 11844 గృహాల నిర్మాణం పూర్తి అయ్యాయన్నారు. పునాదుల స్థాయిలో 5227, రూఫ్ స్థాయిలో 1774, రూఫ్ కాస్టింగ్ స్థాయిలో 346 ఉన్నాయి. పునాదుల పూర్తి అయ్యే స్థితిలో 4614 ఉన్నాయని వివరించారు. కాలనీల్లో రూ.5 కోట్లతో మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వారం చెల్లింపులు జరుగు తున్నాయని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ నెలాఖరు నాటికి రెండు వేల గృహాలు పూర్తి చేయుటకు చర్యలు చేపడుతున్నామని ఆయన చెప్పారు. రాబోయే మూడు, నాలుగు రోజుల్లో వంద ఇళ్ళు పూర్తి చేయాలని చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు. స్లాబ్ కు దగ్గర ఉన్న ఇళ్ళు, స్లాబ్ వేసిన ఇళ్ళు పూర్తి చేయాలని ఆయన సూచించారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంకు రూ.63 లక్షలు విడుదల చేశామని ఆయన తెలిపారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి తీర్మానాలు శత శాతం సోమ వారం నాటికి అందాలని చెప్పారు.ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్.గోవింద రావు, గృహ నిర్మాణ సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ టి.రమేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.కిరణ్ కుమార్, జిల్లా ఆర్. డబ్ల్యు.ఎస్ ఇంజినీరింగ్ అధికారి ఓ.ప్రభాకర రావు, మునిసిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ఇంజినీరింగ్ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి పండగకు ముందే రహదారి పనులు

ఎత్తు బ్రిడ్జి వద్ద మోడ్రన్ బస్ స్టాప్

మయూరి కూడలి వద్ద పనులు పరిశీలించిన ఉపసభాపతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద రహదారి అభివృద్ధి పనులను పైడితల్లి అమ్మవారి పండగకు ముందే అక్టోబర్ 15 నాటికి పూర్తి చేయాలని అధికారులకు, గుత్తేదారులకు ఏపీ శాసనసభ ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామి ఆదేశించారు. గురువారం మయూరి కూడలి - అంబేద్కర్ కూడలి వరకూ జరుగుతున్న రహదారి అభివృద్ధి పనులను, ఎత్తు బ్రిడ్జి దిగువన నూతనంగా నిర్మించబోయే మోడ్రన్ బస్ స్టాప్ ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలన్నారు. నగరపాలక సంస్థ, ఆర్అండ్ బీ అధికారులకు, గుత్తేదారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. అనంతరం నగర కమిషనర్ ఆర్.శ్రీరాములు నాయుడు మీడియాతో మాట్లాడారు. నగరంలోని వివిధ అభివృద్ధి పనులను ఉప సభాపతి కోలగట్ల వీరభద్రస్వామితో కలిసి పరిశీలించామని చెప్పారు. మయూరి కూడలి నుంచి సెంటర్ డివైడర్లు, బ్యూటిఫికేషన్ పనులపై ఉప సభాపతి సూచనలు చేశారన్నారు. అక్టోబర్ 15 నాటికి ఈ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. ఎత్తు బ్రిడ్జి వద్ద బస్సులు ఆగి వెళు తుండటం వల్ల ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంటోందని, ఈ నేపథ్యంలో ఇక్కడ మోడరన్ బస్ స్టాప్ నిర్మించనున్నామని తెలిపారు. ఇప్పటికే ఇక్కడ సుమారు రూ.25 లక్షలతో వివిధ పనులు చేపడుతున్నామన్నారు. కాకినాడకు చెందిన ఓ సంస్థ భాగస్వామ్యంతో ఆధునిక హంగులతో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ బేను నిర్మిస్తున్నట్లు వివరించారు. ఇక్కడ రెస్ట్ రూములు, తాగునీరు, ఏసీ, ఏటీఎం వంటి సౌకర్యాలు ఉంటాయని చెప్పారు. దీంతోపాటు, నగరంలోని వివిధ రహదారుల పనులను త్వరిత గతిన పూర్తిచేసి అమ్మవారి పండుగకు ముందే అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఈఈ కె.శ్రీనివాసరావు, రహదారులు -భవనాలు శాఖ అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ పునరావాస కేంద్రంగా టీటీడీని చేయడాన్ని నిరసిస్తూ బీజేపీ సంతకాలు సేకరణ



విశాలాంధ్ర -శృంగవరపుకోట: రాజకీయ పునరావాస కేంద్రంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం చేయడం పట్ల భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఎస్.కోట పట్టణంలో దుర్గామాత, సిద్ధి వినాయకుని ఆలయాల దగ్గర హిందూ భక్తుల నుండి గురువారం సంతకాల సేకరణ చేపట్టినట్టు బీజేపీ ఓబీసీ మోర్చా మాజీ రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సూర్యారావు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ భక్తుల మనోభావాలకు వ్యతిరేకంగా హిందూ భక్తుల ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి బోర్డులో అన్యమతస్తులను, అవినీతిపరులను, నేర చరిత్ర గల వారిని నియమించి రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చడాన్ని వ్యతిరేకిస్తు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు డి.దాశరధి, మాజీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి దొడ్డి సూర్యారావు, నియోజకవర్గ విస్తారక్ తాడేల భూపతి రావు, సీనియర్ నాయకులు పాలకుర్తి అప్పారావు, నాయకులు ఎల్.సాంబమూర్తి, కాంతమ్మతో పాటు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీలక్ష్మి నరసింహస్వామి ముడుపుల పూజలు



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని సీతానగరంలోగల శ్రీలక్ష్మి నరసింహస్వామి ఆలయంలో గురువారం జరిగిన ముడుపుల పూజలకు పెద్దఎత్తున భక్తులు వివిధ ప్రాంతాలనుంచి తరలి వచ్చి భక్తి శ్రద్ధలతో ఘనంగా పూజలు నిర్వహించారు. శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో తెల్లవారుజామున నుండి సాయత్రం వరకు శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారికి ఆలయఅర్చకులు పీసపాటిశ్రీనివాసాచార్యులు, రామానుజా చార్యులు పూజలను నిర్వహించారు. ప్రతీగురువారం శ్రీలక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో జరుగుతున్న ముడుపుల పూజలకు అనూహ్య స్పందనతో పెద్దఎత్తున వివిధ ప్రాంతాలనుండి భక్తులు విచ్చేసి భక్తిశ్రద్దల తో, ఉపవాసాలతో పూజలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా గురువారం రాఖీపండుగ సందర్భంగా అన్నా చెల్లెల అనుబంధం ఉండాలని కోరుతూ పలువురు పూజలలో పాల్గొన్నారు. ఇక్కడ ఆలయంలో తొమ్మిది వారాలపాటు నిర్విరామంగాభక్తులు పూజలు చేయడం గమనార్హం.

పేటిఎం ద్వారా స్త్రీనిధి చెల్లింపులు



విశాలాంధ్ర-నెల్లిమర్ల: స్త్రీనిధి రుణాలు పేటిఎం ద్వారా చెల్లింపులు చేయడానికి పైలట్ కింద నెల్లిమర్ల మండలం ఎంపికైందని ఎపిఎం సత్యనారాయణ వెల్లడించారు. డిఆర్ డిఎ పీడీ ఎ కల్యాణ్ చక్రవర్తి పేటిఎం ద్వారా చెల్లింపులు చేసే పైలట్ మండలాలను విజయనగరంలో గురువారం ప్రకటించారు. జిల్లాలో నెల్లిమర్ల, జామి, రేగిడి ఆముదాలవలస మండలాలను పైలెట్ గా ఎంపిక చేశారని చెప్పారు. రుణ చెల్లింపులు పారదర్శకంగా ఉండేందుకు పేటిఎం చెల్లింపులు ఉపకరిస్తుందని కల్యాణ్ చక్రవర్తి వెల్లడించారు. కార్యక్రమంలో స్త్రీనిధి ఎజిఎం ఎ ఉమామహేశ్వరరావు, గరివిడి ఏరియా కోఆర్డినేటర్ బంగారమ్మ తదితరులు పాల్గొన్నారు.

6న వాహనాల వేలంపాట నిర్వహణ

విశాలాంధ్ర-సీతానగరం: డిప్యూటీ కమిషనర్ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, విశాఖపట్నం ఆదేశాలప్రకారం వివిధ కేసులలో పట్టుబడిన ఒక ఇండికా కారు. స్కార్పియో కారులను ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ వారి ఆధ్వర్యం లో సీతానగరం ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ వద్ద ఈనెల6న వేలంపాట నిర్వహించడం జరుగుతుందని సీతానగరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఎన్ఫోర్సెమెంట్ ఇన్స్పెక్టర్ పి.దుర్గాప్రసాద్. సబ్ ఇన్స్పెక్టర్ ఎ శ్రావణ్ కుమార్ లు తెలిపారు. మరిన్ని వివరాలకు సీతానగరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ అధికారులని సంప్ర దించాలని వారు కోరారు.

ఆదిభట్ల నారాయణదాసు జయంతి ని నిర్వహించిన శ్రీసాయి కృష్ణా వాకర్స్



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : శ్రీ సాయి కృష్ణా వాకర్స్ ఆధ్వర్యంలో గురువారం అయ్యన్నపేట జంక్షన్ వద్దనున్న నడకమైదానంలో హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణదాసు జయంతి వేడుకలను క్లబ్ అధ్యక్షుడు చెల్లూరి శ్రీనివాసరావు(సి.హెచ్.రమణ) నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రంగస్థల నటులు, ఆసుకవి, తెలుగు భాషా సేవాసంఘం అధ్యక్షుడు ఆర్.బి. రామానాయుడు ఆదిభట్ల నారాయణదాసు వేషధారణలో హాజరయ్యి మాట్లాడుతూ ఆదిభట్ల నారాయణదాసు హరికథా కళాకారుడు, సంగీతం, సాహిత్యం, నృత్యాల మేళవింపుతో హరికథ ప్రక్రియని సృజించి హరికథా పితామహ అనే బిరుదంతో ప్రఖ్యాతిగాంచారని, సంస్కృతాంధ్రాలలో అనేక రచనలు చేసిన రచయిత, కవి, బహుభాషా కోవిదుడు, తాత్వికుడు. తెలుగునాటనే కాక ఇతర రాష్ట్రాలలో కూడా హరికథా ప్రదర్శనలిచ్చి, ప్రజల మన్ననలను పొందిన కళాకారుడు ఆదిభట్ల అని అన్నారు.కార్యక్రమంలో క్లబ్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ ఎ.ఎస్.ప్రకాశరావు మాష్టారు,క్లబ్ గౌరవ సలహాదారులు ఎ.తిరుపతి రావు,క్లబ్ ప్రధానకార్యదర్శి కోట్లసత్యనారాయణ,కోశాధికారి గోవిందరావు, జాలీ వాకర్ గోవింద్,క్లబ్ సీనియర్ సభ్యులు పైడయ్య, వల్లూరి సత్యనారాయణ,జనార్దన్ మాష్టారు, ఆర్.సి.హెచ్. అప్పల నాయుడు, పెనుమత్స అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

మోడీ హటావో..దేశ్‌కి బచావో పేరుతో అక్టోబర్-5న ఢిల్లీ లో బహిరంగ సభ

జయప్రదానికి ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి పిలుపు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా మోడీ హటావో..దేస్కి బచావో పేరుతో అక్టోబర్ 5న ఢిల్లీలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఎల్ బి జి భవనం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 76 ఏండ్లు పూర్తి అయ్యినా దేశ ప్రజల్లో మార్పు లేదని అన్నారు. బ్రిటిష్ వాడిని మన దేశం నుండి వెళ్లగొట్టడానికి భారతదేశంలో ఉన్న అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని సంస్కృతులు, అన్ని భాషలు భిన్నత్వంలో ఏకత్వం నినాదంతో స్వాతంత్ర్యాన్ని సముపార్జించుకున్నాం. కాని ఈ స్వతంత్ర ఫలాలు మనకు దక్కలేద న్నారు. భారతదేశం సుసంపన్నమైనది. నేటికీ భారతీయుల లో ఎక్కువమంది దరిద్రులుగా జీవిస్తున్నారన్నారు. విశాఖ ఉక్కు ను,ప్రకృతి వనరులను, అంతర్జాతీయ పరిశోధనా సంస్థలతో సహా జాతి సంపదను తెగ నమ్మి మోడీ ప్రభుత్వం కార్పోరేట్లకు కట్టబెడుతున్నారన్నారు. ప్రజలపై విద్యుత్ చార్జీలు, చెత్త పన్నులు, అన్నిధరలు పెంచుతున్నారన్నారు. ప్రస్తుతం మహిళలు పరిస్థితి మరీ దారుణంగా తయారయిందన్నారు. మహిళలపై హింస, అత్యాచారాలు దాడులు. ధరల భారం. ఉపాధి లేమి. విశ్రాంతి లేని, ఆదాయం లేని పనిచేస్తున్నరనారు. ఒక వైపు మహిళలు చంద్ర యానం-3 లో 55మంది మహిళా శాస్త్రవేత్తలు కీలకమైన పాత్ర పోషిం చారు. మరోవైపు మహిళలపై దాడు లు మహిళల అభివృద్ధిని అడ్డుకుంటు న్నాయన్నారు. మణిపూర్‌లో ఆదివాసీ మహిళల ను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారా నికి పాల్పడ్డ దుండగులను ఆర్ఎస్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు ప్రోత్సహిస్తున్నారన్నారు. కుకీలకు నిలువు నీడ లేకుండా అక్కడ ఖనిజ సంపదను కబ్జా చేయపూనుకున్నారు. మనువాద సిద్ధాంతం ముందుకు తీసుకువచ్చి స్త్రీలమీద ఆంక్షలు విధించి, స్త్రీ రెండవ తరగతి పౌరు రాలిగా చూస్తూ స్త్రీకి స్వాతంత్రం లేదని, స్త్రీని లైంగిక వస్తువుగా మార్చారన్నారు. దేశవ్యాప్తంగా మహిళా పోరు యాత్రలు జరుపుతూ చివరిగా ఢిల్లీ లో అక్టోబర్ 5వ తేదీన బిజెపి - ఆర్ఎస్ఎస్ హఠావో,నారీ బచావో - భారత్ బచావో నినాదంతో ఐద్వా ఆల్ ఇండియా కమిటీ ఆధ్వర్యంలో జంతర్ మంతర్ వద్ద భారీ బహిరంగసభ జరుగుతుందని. ఈ బహిరంగ సభ ను జయప్రదం చేయాలని పిలుపనిచ్చారు. అనంతరం కరపత్రాలు విడుదలచేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి పి రమణమ్మ, నాయకులు వంజరాపు.లక్ష్మి, వి.లక్ష్మి పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు విశేష ఆదరణ

కిమిడి నాగార్జున

చీపురుపల్లిలో టీడీపీ శ్రేణుల సంఘీభావ ర్యాలీ



విశాలాంధ్ర-చీపురుపల్లి: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకుంది. ఈ నేపథ్యంలో యువ గళం కార్యక్రమానికి మద్దతుగా చీపురుపల్లిలో తెదేపా జిల్లా అధ్యక్షులు, చీపురుపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ కిమిడి నాగార్జున ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర చేపట్టారు. నియోజకవర్గం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు. ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ.. జనవరి 27న చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం నుంచి ప్రారంభమైన లోకేష్ పాదయాత్ర.. అనేక జిల్లాల మీదుగా అశేష ప్రజానీకం మద్దతుతో దిగ్విజయంగా సాగుతోందన్నారు. ఈ 200 రోజుల్లో సామాన్య ప్రజల సమస్యలు వింటూ, తాను అండగా ఉంటానని భరోసానిస్తూ, తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత వారి సమస్యలన్నింటినీ పరిష్కరిస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. యువగళం అంటే పాదయాత్ర ఒక్కటే కాదని.. ఆంధ్రప్రదేశ్ యువత కలలు, ఆకాంక్షలను ప్రతిబింబించే ఓ ప్రయాణమని అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు ఆశా కిరణం నారా లోకేష్ అని ప్రశంసించారు. వైకాపా ప్రభుత్వ అరాచకాలకు సమయం దగ్గర పడిందని, మరి కొన్ని నెలల్లో రాబోయే చంద్రన్న ప్రభుత్వం, అందరి సమస్యలనూ పరిష్కరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు రౌతు కామునాయుడు, పైల బలరాం, వెన్నె సన్యాసి నాయుడు, దన్నాన రామ చంద్రుడు,సారేపాక సురేష్ బాబు,తాడ్డే సన్యాసి నాయుడు,ముల్లు రమణ, మహంతి అప్పలనాయుడు, మహంతి రమణ మూర్తి, కెంగువ ధనుంజయ,పిల్లా అప్పలనాయుడు, సంచాన సన్యాసి నాయుడు, శనపతి శ్రీను,వెంపడాపు రమణ మూర్తి,కిలారి సూర్యనారాయణ,పిల్లా అప్పారావు,అరతి సాహు,సబ్బి సోనియా, పున్నపురెడ్డి శ్రీను,బాణాన రామకృష్ణ నాయుడు,దన్నాన సూరప నాయుడు,రెడ్డి లక్ష్మణ రావు, సప్ప సూరప్పడు,బెవర పురుషోత్తం నాయుడు,గడే సన్యాసప్పల నాయుడు, గంట్యాడ సత్యనారాయణ,నాగులపల్లి నారాయణ రావు, వేంపాడాపు లక్ష్మనాయుడు తదితరులు పాల్గొన్నారు.

రూ.3.60లక్షల విలువైన మేలు జాతి కోళ్ళుచోరీ

కోళ్లు దొంగతనంన జరిగిన షెడ్డు ఇదే

విశాలాంధ్ర-జామి: మండల కేంద్రంలోని కొత్తలి వారి కళ్ళాల సమీపంలో ఉన్న ఓ తోటలో పెంచుకుంటున్న మేలు జాతి కోళ్ళను దొంగలు చోరీ చేసారు. భీమసింగికి చెందిన మురళి అనే వ్యక్తి మేలు జాతి కోళ్ళను ఓషెడ్డు నిర్మాణం చేసి అందులో పెంపకం చేస్తున్నారు. విలువైన ఈకోళ్ళను అత్యంత జాగ్రత్తగా పెంచుతున్నారు. కొద్ది రోజుల క్రితం షెడ్డులో దొంగలు పడి 16 కోళ్ళను దొంగలు పట్టుకుపోయారు. ఈవిషయాన్ని స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసారు. అయితే తాజాగా 40 కోళ్ళను దొంగలు తస్కరించారు. ఉదయం షెడ్డు వద్దకు వెళ్ళిన మురళికి షడ్డు తలుపులు తెరిచి ఉండడంతో అనుమానం వచ్చి పరిశీలన చేయగా చోరీ జరిగినట్లు గుర్తించారు. చోరీ జరిగిన కోళ్ళు విలువ దాదాపు. 3.60లక్షలు ఉంటుందని మురళి తెలిపారు. ఇదే రీతిలో స్థానిక కళ్లంలో ఉన్న అప్పలనాయుడు అనే రైతుకుచెందిన 8 కోళ్లను సైతం దొంగలు గతంలోనే దోచుకు పోయారు. తనకు జరిగిన నష్టాన్ని బాధితుడు పోలీసుల వద్ద మొరపెట్టుకుని తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

ఓటర్ల సర్వేపై గ్రామస్థాయిలో కలెక్టర్ తనిఖీలు

ఇంటింటికీ వెళ్లి దరఖాస్తుల పరిశీలన

విద్యార్థుల చేరికలు శతశాతం జరగాలని ఆదేశం

గరివిడి, చీపురుపల్లిలో కలెక్టర్ నాగలక్ష్మి విస్తృత పర్యటన



విశాలాంధ్ర-చీపురుపల్లి : జిల్లాలో జరిగిన ఇంటింటి ఓటర్ల సర్వేపై జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టారు. ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో భాగంగా, గ్రామస్థాయిలో ఓటర్ల సర్వే సక్రమంగా జరిగిందా లేదా, బిఎల్ఓలు ఇంటింటికీ వచ్చారా లేదా అని గ్రామీణులను ఆరా తీశారు. ఓటర్ల చేర్పులు, తొలగింపుల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించారు. వాటిని దరఖాస్తు చేసిన వారింటికి స్వయంగా వెళ్లి తనిఖీలు నిర్వహించారు. ఓటర్ల సర్వే జరిగిన తీరును తెలుసుకున్నారు. ఓటు తొలగించడం కోసం కుటుంబ సభ్యులునుంచి వచ్చిన దరఖాస్తులో మరణ ధృవీకరణ పత్రం లేకపోతే, పంచనామా నిర్వహించిన తరువాతే ఓటును తొలగించాలని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తును భద్రపరచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కొందరు గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు తమ సమస్యలను తెలిపి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. చీపురుపల్లి, గరివిడి మండలాల్లో జిల్లా కలెక్టర్ గురువారం విస్తృతంగా పర్యటించారు. కలెక్టర్ నాగలక్ష్మి ముందుగా గరివిడి మండలం మందిరివలస చేరుకున్నారు. నిర్మాణంలో ఉన్న సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ భవనాలను పరిశీలించారు. మరో 15 రోజుల్లో పనులు పూర్తి చేసి, భవనాలను ప్రారంభించాలని ఆదేశించారు. ఇటీవలే ప్రభుత్వం అంచనా వ్యయం కూడా పెంచిందని, నిధుల కొరత కూడా లేదని చెప్పారు. వేగంగా పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మండలంలోని మిగిలిన భవనాలను కూడా సవరించిన అంచనాలను రూపొందించి, పనులు నిర్వహించాలని సూచించారు. మందిరివలస గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. వివిధ ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై ఆరా తీశారు. విద్యార్థుల చేరికలపై క్లష్టర్లవారీగా వలంటీర్లతో సమీక్షించారు. ఏ ఒక్కరు కూడా బయట ఉండకూడదని, బడి ఈడు పిల్లలంతా బడుల్లో చేరాల్సిందేనని స్పష్టం చేశారు. శతశాతం చేరికలు జరగాలని, పది, ఇంటర్ ఫెయిలైన విద్యార్థులపై దృష్టి పెట్టాలని సూచించారు. కనీసం ఓపెన్ స్కూల్ ద్వారా అయినా వారి చదువు కొనసాగేలా చూడాలని, అందరి పేర్లు నమోదు చేయాలని ఆదేశించారు. కొండ శంభాం గ్రామంలో కలెక్టర్ పర్య టించారు. గ్రామం లో జరుగు తున్న రీ సర్వే పనులను పరి శీలించారు. రోవర్ పనితీరును తనిఖీ చేశారు. దగ్గరుండి స్టోన్ ప్లాంటేషన్ చేయించారు. అనంతరం గ్రామంలో ఓటర్ల జాబితా సవరణపై ఇంటిం టికీ వెళ్లి ఆరా తీశారు. దరఖాస్తుల ను పరిశీలించారు. బిఎల్ఓల పనితీరును తెలుసుకున్నారు. ఇపి రేషియో, జెండర్ రేషియో తదితర అంశాలపై సిబ్బందిని ప్రశ్నించారు. ఈ పర్యటనలో ఆర్‌డిఓ ఎం.అప్పారావు, తాశిల్దార్ తాడ్డి గోవింద, ఎంపిడిఓ జి.భాస్కరరావు, ఇతర మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

చీపురుపల్లి మండలంలో....

చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామంలో కలెక్టర్ పర్యటించారు. నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్లను పరిశీలించారు. త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుత గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల చేరికలపై ఆరా తీశారు. శతశాతం చేరికలు జరగాలని, దీనిపై సచివాలయ సిబ్బంది, అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. మండలంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియపై తాశిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని 32 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియపై గ్రామాలవారీగా ప్రశ్నించారు. ఆశించినంత వేగంగా సర్వే జరగడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. గతంలో చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూడాలని, సర్వేని త్వరగా పూర్తి చేసి, స్టోన్ ప్లాంటేషన్ చేయాలని తాశిల్దార్‌ను ఆదేశించారు. ప్రణాళికా బద్ధంగా ప్రతీ గ్రామంలో పూర్తిస్థాయిలో ప్రక్రియ నిర్వహించాలని, నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించుకొని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ మండల పర్యటనలో ఆర్‌డిఓ ఎం.అప్పారావు తోబాటు, తాశిల్దార్ ఎం.సురేష్, ఎంపిడిఓ కె.రామకృష్ణరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రెండు చెక్‌బౌన్స్ కేసుల్లో 6నెలల చొప్పున ముద్దాయికి జైలుశిక్ష

విశాలాంధ్ర-శృంగవరపుకోట : రెండు చెక్ బౌన్స్ కేసుల్లో సునీల్ కుమార్ జైన్ అనే ముద్దాయికి 6 నెలల చొప్పున జైలు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి సబ్బవరపు వాణి తీర్పు చెప్పారు. ఒక కేసులో రూ.11,47,000/-లను, మరో కేసులో రూ.9,09,000/-ల చొప్పున పరిహారాన్ని తొమ్మిది శాతం వడ్డీతో చెల్లించాలని తీర్పులో న్యాయమూర్తి వాణి పేర్కొన్నారు. కాగా చెల్లని చెక్కులు పొంది నష్టపోయిన బాధితుల తరపున సీనియర్ న్యాయవాది టీటీవీ రమణాజీ వాదించారు.

టీడీపీలో చేరిన పోల సత్యనారాయణ



విశాలాంధ్ర-పార్వతీపురం: ఇటీవల టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్ర బాబు నాయుడు పార్వతీపురం వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా కలిసిన పోల సత్యనారాయణ గురువారం టిడిపిలో చేరారు. ఆయనకు కండువావేసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వా నిస్తునట్లు టీడీపి నియోజక వర్గ ఇంచార్జి బోనేల విజయచంద్ర తెలిపారు.విద్యాసంస్థల అధినేతగా, రియల్ ఎస్టేట్ వ్యాపారిగా, నియోజకవర్గంలో పలువురితో సత్సంబంధాలు కలిగిన పోల సత్యనారాయణ పార్టీలోకి రావడంపట్ల ఇంచార్జి విజయ్ చంద్ర, టీడీపి రాష్ట్ర అధికార ప్రతినిధి,మాజీ ఎమ్మెల్సీ ద్వారపురెడ్డి జగదీష్,మాజీ ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు, మాజీ మున్సిపల్ చైర్మన్ డి శ్రీదేవి, నియోజక వర్గంలోని మూడు మండలాల పార్టీ అధ్యక్షులు దొగ్గ మోహన్, కొల్లి తిరుపతిరావు, రవికుమార్, గొట్టాపు వెంకటనాయుడు, రెడ్డిశ్రీనివాసరావు తదితరనాయకులు అభినందించారు. తనవంతు టీడీపీ బలోపేతానికి, పార్టీగెలుపుకు అహర్నిశలు కష్టపడి పనిచేస్తానని పిఎస్ఎన్ తెలిపారు.

రైతులకు పైపులు పంపిణీ



విశాలాంధ్ర-నెల్లిమర్ల: మండలంలోని సతివాడ గ్రామంలో రైతులకు ఏడబ్ల్యూడీ పానీ పైపులను సర్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు రెడ్డి సత్యనారాయణ గురువారం పంపిణీ చేశారు. రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేసిన ఈ పైపుల ఉపయోగాన్ని ఆ సంస్థ సమన్వయకర్త శ్రీనివాసరావు రైతులకు వివరించారు. వాటి వినియోగంతో నీటిని ఆదా చేయవచ్చునన్నారు. అలాగే పంటల దిగుబడి పెరుగుతుందని చెప్పారు. చందక త్రినాథ్, మీసాల లక్ష్ము, ఆల్తి సూరిబాబు, మీసాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

గుచ్చిమిలో ఓటరు తొలగింపులను పరిశీలించిన ఆర్డీఓ హేమలత



విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని గుచ్చిమి గ్రామ పంచాయతీలో ఓటరు తొలగింపు ప్రక్రియను రెవిన్యూ డివిజనల్ అధికారి, పార్వతీపురం నియోజక వర్గ ఓటరు నమోదు అధికారి కె.హేమలత పరిశీలించారు. గుచ్చిమిగ్రామంలో 108, 109 పోలింగ్ కేంద్రాలలో 58ఓట్లు తొలగింపుగూర్చి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈసంధర్భంగా ఆర్డీఓ హేమలత మాట్లాడుతూ ప్రతి మంగళవారం ఓటరు నమోదు అధికారి పరిధిలో రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తున్నా మన్నారు. అందులో బూత్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి ఓటరు తొలగింపు ప్రక్రియను, వివరాలను తెలియజేయడం ద్వారా మరింత పారదర్శకంగా ఉంటుందని చెప్పారు. ప్రతినిధుల సూచన మేరకు గురువారం బూత్ స్థాయిలో సమావేశాలు నిర్వహించి తొలగింపు వివరాలు వెల్లడించాలని బి.ఎల్.ఓలను ఆదేశించామన్నారు.పార్వతీపురం నియోజక వర్గంలో అన్ని బూత్ లలో బి.ఎల్.ఓలు సమావేశాలు ఏర్పాటు చేశారని చెప్పారు. బూత్ స్థాయి ఏజెంట్లు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించడం జరుగుతుందన్నారు. తప్పులులేని ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఆమె తెలిపారు. తొలగింపు జరిగిన ఓట్లపై సందేహాలు ఉంటే వెంటనే తెలియజేయాలని ఆమె కోరారు. బూత్ స్థాయి ఏజెంట్లతో ఆర్.డి.ఓ ముఖాముఖి మాట్లాడుతూ వారి సందేహాలను నివృత్తి చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ మర్రాపు శ్రీదేవి, ఎంపిటిసి జగదీష్,సెక్రటరీ దనలక్ష్మి , బిఎల్ఓలైన మహిళా పోలీస్ స్వాతి, వి ఆర్ ఓ గణపతి,సచివాలయం సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో ఎయిమ్ ఫర్ సేవాలో అన్నదానకార్యక్రమం నిర్వహణ



విశాలాంధ్ర -సీతానగరం: మండలంలోని లచ్చయ్యపేటలోఉన్న ఎయిమ్ ఫర్ సేవా ఆశ్రమంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్ జన్మదిన వారోత్సవాలులో బాగంగా ఆశ్రమంపిల్లలకు అన్నదాన కార్యక్రమంను జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బాబు పాలూరు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. క్షేత్రాలయంలో విధ్యార్థుల ప్రతిభను కొనియాడారు. గత ఏడాది బాబు పాలూరు వాటర్ సమస్య ఉందని పిల్లలు అడిగితే, వారికోసం వాటర్ ప్యూరిఫైను అందజేసారని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో బలిజిపేట మండల అధ్యక్షుడు బంకురు పోలినాయుడు, పి ఎస్ రావు,శంకర రావు,శ్యామ్, మహేష్, సతీష్,హేమంత్, వీరమహిళలు దివ్య, అలివేలు, సత్య, శ్రీదేవి తదితరులతో పాటు హాస్టల్ మేనేజరు సురేష్ లు పాల్గొన్నారు.

గడపగడపకు లో తమ్మన్న శెట్టి



విశాలాంధ్ర-విజయనగరం టౌన్: నగరంలోని 40 డివిజన్లో ఎల్.బి.నగర్ నుండి జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో కోలగట్ల తమ్మన్న శెట్టి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గడప గడపకు వెళుతూ ప్రభుత్వ పథకాల పనితీరు, లబ్దిదారులకు అవి ఎంతవరకు నేరుగా చేరువవుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వాలంటీర్ల ద్వారా ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందిస్తున్నందుకు ప్రజలంతా ఎంతో సంతోషంగా ఉన్నారన్నారు. కార్పొరేటర్ బోనెల ధనలక్ష్మి మాట్లాడుతూ తమ వార్డులో ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేశామన్నారు. కార్యక్రమంలో జోనల్ ఇన్చార్జి దూబే , వైసిపి నాయకులు గాలి భాస్కరరావు, మురళి, డివిజన్ అధ్యక్షుడు వాసుదేవరావు, మహిళా అధ్యక్షురాలు నందిని, యువజన అధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.

బాబా వారి గర్భాలయానికి విశేష అలంకరణ, పంచామృతాభిషేకాలు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : బాబా మెట్ట ఏడు కోవెలలో కొలువైయున్న షిరిడి సాయిబాబా వారికి శ్రావణ పౌర్ణమి గురువారం కలిసిన విశేష పర్వదినం సందర్భంగా బాబా వారి గర్భాలయాన్ని అన్ని రకాల పండ్లతో అలం కరించి బాబాకు విశేష పంచామృత అభిషేకాలు అష్టోత్తర శతనామార్చనలు నిర్వహించారు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాబా వారిని దర్శించుకున్నారు పూజా కార్యక్రమాలలో ఆలయ అర్చకులు పేరి సూర్య తేజ శర్మ ఆలయ అధ్యక్షుడు కె.పి రాజు సెక్రటరీ పి శివకుమార్ కోశాధికారి టి సాంబమూర్తి మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమాజ సేవకు పునరంకితం కావాలి : గురాన అయ్యలు

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ : సమాజ సేవలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఇతరులకు ఆదర్శంగా నిలవాలని జనసేన నాయకుడు గురాన అయ్యలు అన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా గురువారం పినవేమలి ఏబిసిడి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. అలాగే విజయనగరం పట్టణ నిరాశ్రయుల వసతి గృహములో పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గురాన అయ్యలు మాట్లాడుతూ సంపాదనకే రాజకీయాలు పరిమితమైన నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సమాజసేవలో పునరంకితం కావడం అభినందనీయమన్నారు. ఆయన స్ఫూర్తితో పేద ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా జనసేన కార్యకర్తలు కృషిచేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ.. ప్రజల పక్షాన నిలిచి పోరాటాలు చేయాలని ఆయన సూచించారు. ప్రజలకు ఏది కావాలో అది తెల్సుకుని ప్రభుత్వం అమలుచేసేలా ఒత్తిడి తేవడంలో జనసేన కార్యకర్తలు ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు చక్రవర్తి, మాతా గాయిత్రి, టి.రామకృష్ణ(బాలు), వజ్రపు నవీన్ , పవన్ కుమార్ , భార్గవ్ , అడబాల వేంకటేష్, సాయి,సురేష్ కుమార్ ,అప్పలనాయుడు,సయ్యద్ బుఖారి,లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సాంద్ర వ్యవసాయ పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు

విశాలాంధ్ర-పాచిపెంట : తక్కువ భూమిలో ఎక్కువ పంటలు తక్కువ నీటితో ఎక్కువ సాగు ఏకపంట విధానం కాకుండా బహుళ పంటల విధానం ఎంతో మేలని ఈ విధానాలు గిరిజనుల సాంప్రదాయ సాగు విధానాలని వ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు గొట్టురు కుడుమూరు కన్నయ్యవలస వేటగాని వలస గ్రామాలలో పంటలను వ్యవసాయ అధికారి పరిశీలించారు వ్యవసాయ శాఖ ద్వారా శత శాతం రాయితీపై ఇచ్చిన కంది విత్తనాలను గిరిజనులు పూర్తిగా సద్వినియోగం చేశారని పత్తిలో అంతర పంటగా కంచె పంట గా వేయడమే కాకుండా చిరుధాన్యాలు కూరగాయలు ఆకుకూరలు వంటి పంటలను అంతర పంటలుగా వెయ్యడమే కాకుండా వరి పంట గట్లపై కూడా చిక్కుడు బెండ వంటి పంటలను సాగు చేస్తూ ఎక్కడ కూడా భూమి ఖాళీగా లేకుండా పంటలు వేశారని ఈ విధానం పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు చేస్తుందని జీవ వైవిధ్యాన్ని పెంచుతుందని మేలు చేసే కీటకాల సంఖ్య పెరగడంతో పాటుగా మానవ మనుగడకు ఎంతో అవసరమైన తేనెటీగల వృద్ధి చెందడానికి ఉపయోగపడతాయని ఈ విధానాలను అన్నిచోట్ల అన్ని రైతు భరోసా కేంద్రాలలో తెలియపరుస్తామని అన్నారు సిఆర్పి కక్రీ శ్రీనివాసరావు ఐ సి ఆర్ పి చదల సంజీవరావుతో కలిసి గిరిజనుల సాగు పంటలను పరిశీలించారు రైతు దుంబర రాము తన పత్తి చేలో వేసిన బెండ చిక్కుడు గోంగూర కాకర వంటి పంటలను చూపించి వర్షం పడిన వెంటనే మినుములు చల్లుకుంటామని రాయితీ విత్తనాలను సరఫరా చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో వి ఏ ఏ భారతి పాల్గొన్నారు.

వైద్యసేవలు ప్రజలకు అందాలి

విశాలాంధ్ర-గరుగుబిల్లి: ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న అన్ని వైద్య సేవలు, సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి, చేరువయ్యేలా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు సూచించారు. గరుగుబిల్లి, రావివలస, ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు, వైద్య సిబ్బందితో డాక్టర్ జగన్నాథరావు అధ్యక్షతన గురువారం పలు ఆరోగ్య కార్యక్రమాల పై గరుగుబిల్లి లో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి ఆరోగ్య కార్యక్రమం పై ప్రజల్లో అవగాహన కల్పించి, పూర్తిస్థాయిలో వైద్య సేవలు చేరువయ్యేలా వైద్య సిబ్బంది అందరూ కృషి చేయాలన్నారు. ప్రోగ్రాం అధికారులతో కలిసి అన్ని ఆరోగ్య కార్యక్రమాలపై ఆయా సచివాలయాల వారీగా నివేదికలను పరిశీలించి సమీక్ష జరిపారు. పురోగతి తక్కువగా ఉన్న వారిని అందుకు గల కారణాలపై ఆరా తీసి, పురోగతి సాధించాలని ఆదేశించారు. ఫ్యామిలీ డాక్టర్ ప్రోగ్రాం ద్వారా ప్రభుత్వం అందజేస్తున్న వైద్య సేవలన్నీ గ్రామీణ ప్రజలకు వినియోగించాలన్నారు. ఎస్డిజి లక్ష్యాలైన గర్భిణీలు, ఐదేళ్ళ లోపు పిల్లలు, కిశోర బాలికల్లో రక్తహీనత అధిగమించాలన్నారు. ఇ-ఆశా యాప్ ను ప్రతి రోజూ ఆశా కార్యకర్తలు ఉపయోగించి, సూచించబడిన ఆరోగ్య వివరాలు నమోదు చేయాలన్నారు. గర్భిణీలకు ప్రభుత్వ ఆసుపత్రిలో తనిఖీలు జరిగేలా చూడాలన్నారు. ఐదేళ్ళలోపు పిల్లల్లో డ్రాప్అవుట్స్, లెఫ్ట్ అవుట్స్ గుర్తించి మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమంలో వారికి టీకా పూర్తి చేయాలన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని, విధి నిర్వహణల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, డిప్యూటీ డిఎమ్ హెచ్ఓ డాక్టర్ విజయపార్వతి, ఎఫ్ డిపి నోడల్ అధికారి డాక్టర్ వినోద్, ఎపిడిమియాలజిస్ట్ డాక్టర్ నవీన్, వైద్యాధికారులు,సూపర్ వైజర్స్, ఎఎన్ఎమ్ లు,సిహెచ్ఓ లు పాల్గొన్నారు.

తోట పల్లికుడి కాల్వ ఆయకట్టు శివారు గ్రామాలకు నీరందించే దెప్పుడు?

విశాలాంధ్ర-వంగర : తోటపల్లి కుడి కాల్వ శివారు గ్రామాల కు ఇప్పటికీ నీరందటం లేదు.తోటపల్లి కాల్వ నుండి పంట పొలాలకు నీరు విడిచిపెట్టి రెండు నెలలు కావస్తున్నప్పటికీ ఇంతవరకూ సాగు నీరు అందకపోవడం పై రైతు లు అయుకట్టు రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అయితే వర్షాలు, బోర్లు వల్ల ఉబాలు ఏదో విధంగా పూర్తి చేశారే తప్ప ప్రస్తుతం బాగా కాస్తున్న ఎండలకు సాగునీరు అవసరమని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. తోటపల్లి అయుకట్టు గ్రామాల్లో శివారు గ్రామాలు వంగర, ఎం.శీతారాంపురం, శివ్వాం,తలగాం గ్రామాల్లో గల సుమారుగా 2 వేల ఏకరాల వరకూ గల ఆయకట్టు పొలాలకు సాగు నీరు అందక పోవటంతో ఇప్పుడిప్పుడే ఉభాలు పూర్తి చేశారు. ఇదుపులు పూర్తికావచ్చి నా,ప్రస్తుతం గత మూడు రోజులు గా కాస్తున్న ఎండలు కు పంట చేలు ఎండి పోతాయన్న ఆందోళనలో రుతులు కొట్టు మిట్టాడుతున్నారు. మండలంలో తోటపల్లి కుడిప్రధాన కాల్వ కిందను వంగర మండలంలో వీవీ ఆర్పేట, జేకే గుమ్మడ, పెదరాజులగుమ్మడ, చినరాజులగుమ్మడ, రుషింగి, కొప్పర వలస,బంగారు వలస,కొత్తవలస, మద్దివలస, తలగాం, ఎం. శీతారాంపురం, శివ్వాం, వంగర తదితర గ్రామాల్లో సుమారుగా ఐదువేల ఏకరాల వరకూ సాగు భూమికి నీరందించవలసి ఉంటుంది.అయితే ఇందులో తోటపల్లి కుడి ప్రధాన కాల్వకు ముందు నున్నటు వంటి మన్యం జిల్లా గరుగుబిల్లి మండలంలో గల దాదాపుగా 20 గ్రామాలకు నీరు అంది ఉడుపులు పూర్తయితే తప్ప,కింద నున్నటువంటి వంగర మండలం నకు సంబందించిన అయకట్టు గ్రామాల్లో పంటపొలాలకు సాగు నీరు అందుతుంది. ఇందులో శివారు గ్రామాలకు, కాల్వకు మీదనున్న గ్రామాల్లో దమ్ములు పూర్తియిన తరువాతనే, ఆ కాల్వ శివారు గ్రామాల ఆయకట్టు పొలాలకు సాగు నీరందదన్నది ప్రత్యేకంగా చెప్ప నక్కర్లేదు. ఇలాంటి కారణాలవల్ల వంగర, శివ్వాంనక్కర్లేదు. ఇలాంటి కారణాలవల్ల వంగర, శివ్వాం, ఎం.శీతారాంపురం, తలగాం గ్రామాల్లో సాగు పొలాలకు కాల్వల నుంచి ఇప్పటికీ సాగు నీరు అందక పోవటం తో అయకట్టు రైతులు తోటపల్లి ఇంజినీరింగ్ అధికారుల పైమండిపడుతున్నారు.సంభందిత అధికారులు కల్పించుకొని కాల్వ శివారు గ్రామాల ఆయకట్టు పొలాలకు సాగు నీరు అందించేట ట్లు చూడవలసిన బాధ్యతవారిపై ఉంది.

లోకేష్ యువగళం పాదయాత్రకు గొంప క్రిష్ణ ప్రజాగళంతో సంఘీభావ యాత్ర

విశాలాంధ్ర-కొత్తవలస: తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రకు మద్దతుగా, తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి శృంగవరపుకోట యువ నాయకులు గొంప క్రిష్ణ అధ్వర్యంలో ప్రజాగళం మద్దతుతో సంఘీభవ యాత్ర చేపట్టారు. గురువారం ఉదయం శృంగవరపుకోట నియోజకవర్గ తెలుగుదేశం యువనేత టీడీపీ రాష్ట్ర పార్టీ కార్యదర్శి శ్రీ గొంప క్రిష్ణ ఆధ్వర్యంలో కొత్తవలస మండలం దేశపాత్రునిపాలెం జంక్షన్ నుండి కొత్తవలస జంక్షన్ వరకు సుమారు 3 కిలోమీటర్లు దూరం , సుమారు 2000వేల మందికార్యకర్తలతో , మహిళలతో భజనలు,చిడతలతో బాణ సంచారాలతో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా గొంప కృష్ణ మాట్లాడుతూ ప్రియతమ నేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు విజయవంతంగా పూర్తి చేసిన సందర్భంగా యువనేత కు మద్దతు తెలుపుతూ సంఘీభావ పాదయాత్ర నిర్వహించినట్లు తెలిపారు. ఈ పాదయాత్రలో పాల్గొన్న టీడీపి కార్యకర్తలకు చల్లని పానీయాలు, మజ్జిగలు అందజేసారు. అనంతరం కొత్తవలస జంక్షన్ వద్ద గల స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అడుగునే ఆయుధంగా మలచి.. రాష్ట్ర ప్రజల పక్షాన నిలిచి. యువగళం ద్వారా యువతరాన్ని కదిలిస్తున్న మా ప్రియతమ యువనేత నారా లోకేష్ పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసికొన్న శుభసందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సంఘీభావం తెలియజేశారు., ఈ పాదయాత్రకు తరలివచ్చిన 5మండలాల నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంఘీభావ పాదయాత్ర కార్యక్రమంలో లగుడు రవి కుమార్ (జామి టీడీపీ మండల పార్టీ అధక్ష్యలు),గొంప వెంకటరావు (వేపాడ టీడీపీ మండల పార్టీ అధక్ష్యలు), గొరపల్లి రాము (కొత్తవలస టీడీపీ మండల పార్టీ అధక్ష్యలు),బండారు పెదబాబు (జామి మండలం మాజీ జడ్పీటీసీ), రాయివరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు),రెడ్డి పైడి బాబు (జామి), గుమ్మడి భారతి(ఎన్.కోట), తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ యువగళానికి మద్దతుగా పాదయాత్ర

విశాలాంధ్ర-భోగాపురం: టీడీపీ యువనేత నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా లోకేష్ పాదయాత్రకు సంఘీభావంగా టి డి పి నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జి కర్రోతు బంగార్రాజు పాదయాత్ర చేపట్టారు. మండలంలో చెరుకుపల్లి నుండి లింగాలవలస గ్రామం వరకు సుమారు 3కిలోమీటర్లు పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో తెలుగు తమ్ముళ్లలో ఉత్సాహం ఉరకలేసింది. పాదయాత్రకు సంఘీభావంగా మేము సైతం అంటూ టీడీపీ నేతలు, కార్యకర్తలు ,పెద్ద సంఖ్యలో ప్రజలు పాదయాత్రలో పాల్గొని మద్దత్తు తెలిపారు. ఈ సందర్భంగా బంగార్రాజు మాట్లాడుతూ సామాన్యంగా ప్రారంభించిన లోకేష్ పాదయాత్ర నేడు మహా ఉధృతమై వైసిపి నాయకుల గుండెల్లో భయం మొదలయిందన్నారు. లోకేష్ పాదయాత్రకు వైసిపి ప్రభుత్వం ఎన్నో ఆటంకాలు సృష్టిస్తుందని వాటిని లెక్కచేయకుండా ప్రజలు తండోపతండాలుగా పాదయాత్రలో పాల్గొంటున్నారన్నారు. లోకేష్ కు రోజు రోజుకు జానాకర్షణ పెరుగుతుందని రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాలలో టిడిపి విజయం సాధిస్తుందన్నారు. వచ్చే జూన్ తరువాత వైసిపి పార్టీ ఉండదు జగన్ కూడా బయట ఉండదని, వైసీపీ నాయకులందరూ బంగాళాఖాతంలో కలిసిపోతారని ఎద్దేవాచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సువ్వాడ రవిశేఖర్,డెంకాడ మాజీ ఎంపీపీ కంది చంద్రశేఖర్ ,మాజీ జడ్పీటీసీ పతివాడ అప్పలనారాయణ ,పతివాడ తమ్మా నాయుడు,కర్రోతు సత్యనారాయణ,మహంతి శంకరరావు ,పల్లె భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు

అందరికీ మేలు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించండి

– గడప గడపలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శృంగవరపుకోట :అందరికీ మేలు చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మళ్లీ ఆశీర్వదించాలని ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు విజ్ఞప్తి చేశారు. ఎస్.కోట పట్టణంలోని 4వ గ్రామ సచివాలయం పరిధిలో 'గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం' గురువారం సాయంత్రం నిర్వహించారు. ప్రతి కుటుంబం సంతోషంగా ఉండటమే వైఎస్సార్సీపీ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా వర్తించిన పథకాల ప్రయోజనాలు, ప్రభుత్వ విధానాలు, ప్రస్తుత వైఎస్సార్సీపీ ప్రభుత్వం పాలన, గత టీడీపీ ప్రభుత్వ పాలన వ్యత్యాసాలను ఎమ్మెల్యే వివరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతు "సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అట్టడుగు స్థాయిలో ప్రతి ఒక్క పౌరునికి నేరుగా చేర్చే లక్ష్యముతో ప్రారంభించామని, ఈ మహోన్నత కార్యక్రమంలో ఒక ప్రజా ప్రతినిధిగా భాగం కావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నియోజకవర్గంలో ప్రతి గడపను సందర్శించడం ద్వారా ప్రజల సాధక బాధకాలు క్షేత్ర స్థాయిలో తెలుసుకున్నానని, ప్రజల ఆర్థిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టబడి ఉందని స్పష్టం చేశారు. యువతకు విద్య ఉపాధి రంగంలో అవకాశాలు రావాలంటే మళ్ళీ జగనన్న అధికారంలోకి రావాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోపాడ కుమార్, రాష్ట్ర డైరెక్టర్ వాకాడ రాంబాబు, వేపాడ ఎంపీపీ దొగ్గ సత్యవంతుడు, వేపాడ జెసిఎస్ ఇంచార్జ్ మోజంకి శ్రీను, పుణ్యగిరి ట్రస్ట్ చైర్మన్ పి.రామకృష్ణ, బొద్దు వెంకటరమణ (శ్రీను), ఏఎంసీ డైరెక్టర్ పార్వతి, ఎంపీటీసీలు కదారి అప్పయ్య, వార్డు సభ్యులు కోసూరి భారతి,గనివాడ శ్రీను, పాపారావు పాలు రాము, మామిడి శంకర్ (బుజ్జి), కదారి జయశంకర్, మోపాడ కోటి, ఈశ్వర అప్పల నాయుడు,చిప్పాడ రమణ, ఎలమంచిలి అప్పారావు,ఒబ్బిన బంగారు నాయుడు, తిమ్మిడి ఎంపీటీసీ ధర్మారావు, వీరనారాయణ సోంబాబు, కృష్ణాపురం ఈశ్వరరావు, ఓబులయ్యపాలెం శేఖర్, సర్పంచులు ఎంపీటీసీలు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రంలోని మతోన్మాద బీజేపీని గద్దె దించాల్సిందే..

సంతకాల సేకరణలో సీపీఎం మండల కార్యదర్శి మద్దిల రమణ

విశాలాంధ్ర-శృంగవరపుకోట: కేంద్రంలోని మతోన్మాద బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిందేనని సీపీఎం మండల కార్యదర్శి మద్దిల రమణ పిలుపునిచ్చారు. భారత్ కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సి పి ఐ ఎం) ఆల్ ఇండియా కమిటీ పిలుపులో భాగంగా శృంగవరపుకోట మండల కేంద్రంలోనీ శ్రీనివాస కాలనీ, ఆర్టీసీ కాంప్లెక్స్, దేవి కూడలి ప్రాంతంలో సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని సీపీఎం నాయకులు గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా మద్దిల రమణ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలోను, ధరలను అదుపు చేయడంలోనూ ఘోరంగా విఫలమయిందని విమర్శించారు. గద్దెనెక్కిన మొదలు ప్రజా వ్యతిరేక విధానాలను అమలుచేస్తూ కార్పొరేట్లకు, బడా పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తూ పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపుతుందన్నారు. రాష్ట్రాల హక్కులను హరిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రజల పై అధిక పన్నులు వేసి ఆదాయాలు రాబట్టాలని ఆదేశాలు రాష్ట్రాలకు జారీ చేస్తోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్య విధానాలకు నిరసనగా సెప్టెంబర్ 1న గ్రామ వార్డు సచివాలయాలకు విజ్ఞాపన పత్రాలు సమర్పణ, సెప్టెంబర్ 3న నిరుద్యోగ వ్యతిరేక దినం, 4న మండల కేంద్రాల వద్ద ధర్నాలు వంటి కార్యక్రమాల్లో ప్రజలు నిరుద్యోగులు, రైతులు కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు చెలికాని ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ : నీలాపు దేవి

విశాలాంధ్ర విజయనగరం టౌన్ అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్ అని భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు దేవి అన్నారు. గురువారం జంధ్యాల పౌర్ణమి, రాఖీ పండుగ పురస్కరించుకొని పట్టణంలో ఉన్న పోలీస్ స్టేషన్లో ఉన్న సిబ్బందికి రక్షాబంధన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సిబ్బందికి రాఖీలు కట్టి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోదర సోదరీమణుల మధ్య అనుబంధాన్ని పెంచే ప్రత్యేక పండుగ రక్షాబంధన్ అన్నారు. ఈ పండగను దేశవ్యాప్తంగా అన్నా చెల్లెలు జరుపుకుంటారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రంధి కృష్ణమూర్తి, నీలాపు రేఖ తదితరులు పాల్గొన్నారు.

పవన్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మొక్కల పంపిణీ

విశాలాంధ్ర-బెలగాం : పార్వతీపురం మెయిన్ రోడ్డులో గురువారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మొక్కలు పంపిణీ కార్యక్రమం పార్వతీపురం నియోజకవర్గ నాయకులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు చందక అనీల్, గొర్లి చంటి, రాజాన రాంబాబు, రెడ్డి కరుణ, మానేపల్లి ప్రవీణ్, సీతానగరం మండల అధ్యక్షులు పాటి శ్రీను, పార్వతీపురం ఐటి కోఆర్డినేటర్ పైల సత్యనారాయణ, మండల శరత్, కడగల శ్యామ్ సుందర్, ఉబ్బిసెట్టి సాయి, సంబాన రమేష్, బుగత సాయి, శిరిపురపు పైడిరాజు, పోలినాడుడు డు, రెడ్డి నాగరాజు, తరకేష్, శ్రీను, అజయ్ తదతరులు మాట్లాడుతూ జనసేనపార్టీ సిద్ధాంతాలలో ఒకటైన పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని రూపొందించామని అలాగే ఈ వైసీపీ ప్రభుత్వంలో వైసీపీ నాయకులు పర్యావరణాన్ని ఎంతలా నాశనం చేస్తున్నారో ప్రజలకు వివరిస్తూ మొక్కలు పంపిణీ చేశారు. అలాగే 2024 అసెంబ్లీ ఎన్నికలలో పవన్ కళ్యాణ్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.

గంజాయి ఇతర మాదక ద్రవ్యాల రవాణా కు చెక్

స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో జై భీమ్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్

విశాలాంధ్ర-బొబ్బిలి: మత్తు రహిత సమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మత్తు పదార్థాలకు దూరంగా ఉండి యువతీ యువకులు వివిధ పోటీ పరీక్షలపై ప్రత్యేక దృష్టి సారించి ఉద్యోగుల సాధనకు కృషి చేయాలని మత్తు పదార్థాలకు జీవితాలను చిత్తు కావద్దని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సీఐ జై భీమ్ యువతీ యువతలకు పిలుపునిచ్చారు. అందులో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, ఇన్స్పెక్టర్ ఆర్. జైభీమ్, ఆధ్వర్యంలో బొబ్బిలి గ్రోత్ సెంటర్ జంక్షన్ వద్ద వాహన తనిఖీ లు విస్తృతంగా నిర్వహించారు. ఎవరూ గంజాయి ఇతర డ్రగ్స్ లాంటి నిషేధిత పదార్థాలు రవాణా అవకుండా నిరోదించేందుకు ప్రతీ వాహనాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని,ఇటువంటి తనిఖీ లకు వాహన దారులందరు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిపార్ట్మెంట్ వారికి తనిఖీ లో సహకరించాలని సీ.ఐ. జైభీమ్ కోరారు.

కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో సంఘీభావ పాదయాత్ర

విశాలాంధ్ర -గజపతినగరం: టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ చేపడుతున్న యువ గళం పాదయాత్ర 200 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా గజపతినగరం టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సంఘీభావ పాదయాత్ర విజయవంతం అయింది స్థానిక పార్టీ కార్యాలయం నుండి ఎన్టీఆర్ విగ్రహం వరకు మరియు మెంటా డ రోడ్డు మీదుగా ఈ సంఘీభావ పాదయాత్ర జరిపారు అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పూల మాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు లంక చిన్ననాయుడు లంక సత్యనారాయణ మిత్తి రెడ్డి వెంకటరమణ మిత్తిరెడ్డి రమేష్ కర్రీ సత్యనారాయణ కర్రి ఆదినారాయణ పిన్నింటి లక్ష్మనాయుడు మజ్జి గోవింద కృష్ణ అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా రాఖీ వేడుకలు

విశాలాంధ్ర-డెంకాడ: మండల కార్యాలయంలోగురువారం ఎంపీడీవో డిడి స్వరూప రాణి అధ్యక్షతన మహిళలందరూ ఆధ్వర్యంలో రాఖి పండుగను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పడకుండా అప్పలనాయుడు ముఖ్యఅతిథిగా హాజరైనారు ఈ సందర్భంగా మహిళల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూఇల్లాలు బాగుంటేనే ఇల్లు బాగుంటుంది జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నారని అన్నారు అక్కచెల్లంలో ఆర్థికంగా సామాజికంగాబలపడుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల మహిళా అధికారులు అందరూ ఎమ్మెల్యే ఎంపీపీ వైసీపీలకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు సూరిబాబు ఎంపీపీ బట్టుపల్లి వాసుదేవరావు వైస్ ఎంపీపీ పిన్నింటి తమ్మి నాయుడు ఎంపీడీవో డిడి స్వరూప రాణి ఎమ్మార్వో ఆదిలక్ష్మి వ్యవసాయ అధికారి పి నిర్మల ఏపిఎం విజయలక్ష్మి ఇతర శాఖల మహిళ అధికారుల పాల్గొన్నారు.

నేడు ఎస్.కోటలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

ట్రాన్స్ఫార్మర్ల మధ్య ఐడియల్ స్పాన్ పనులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయనగరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ డివిజన్ జి.సురేష్ బాబు ఆదేశాల మేరకు విద్యుత్ ప్రమాదాలను నివారించడానికి ట్రాన్స్ఫార్మర్ల మధ్య డెడ్ స్పాన్లను (ఐడీయల్) తయారు చేయడం కోసం ఎస్.కోట పట్టణంలో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎల్.సీ తీసుకోవడం జరిగిందని ఏపీఈపీడీసీఎల్ ఎస్.కోట అసిస్టెంట్ ఇంజనీర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్.కోటలోని మయూర ఇన్, మెయిన్ రోడ్డు, ఎస్.ఆర్.కె.సెల్ పాయింట్, రామ్ నగర్, రామ్ నగర్ లేబెట్, ఎస్బిహెచ్ బ్యాంకు, ఫైర్ ఆఫీసు, పోస్టాఫీస్, శ్రీనివాస థియేటర్, గౌరీనగర్, ఎడ్ల వీధి, గర్ల్స్ హైస్కూలు, ముస్లిం వీధి, కందాల వీధి, రెల్లివీధి, కాపువీధి, చింతావీధి, పెద్దవీధి, కోటవీధి ఫీడర్, గాంధీబొమ్మ డౌన్, ఆర్కే స్టోర్స్, వన్ వే ట్రాఫిక్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు నిలిపివేసి సంబంధించిన ఐడీయల్ స్పాన్ పనులు చేయనున్నామని ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

పేదవాడికి సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయం

జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: రాష్ట్రంలో పేదవాడికి సంక్షేమ పథకాలు అందించటమే ప్రభుత్వ ధ్యేయం అని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివా సరావు అన్నారు. గురువారం నాడు నరసయ్యపేట గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భహిరంగ సభలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత పేదలు, మహిళలు, రైతులు, విద్యార్థుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టటం జరిగిందన్నారు. అభివృద్ధి, సంక్షేమ%శీ% రెండు ప్రభుత్వానికి కళ్లు లాంటివని ఆయన అన్నారు. అభివృద్ధి అంటే తెలియని నాయకులు ఈ రోజు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని అన్నారు. రాజకీయాలుకు, కులాలుకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించే ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ లో ప్రవేశ పెట్టిన పథకాలును చూసి ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు ఆయా రాష్ట్రంలో ప్రవేశపెట్టేందుకు తహ తహలాడుతుంటే మన రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవాక్కు చవాక్కులు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. లంచాలకు తావు లేకుండా ప్రజలు ముంగిటకే సేవలు అందించాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ ఏర్పాటు జరిగిందని తెలిపారు. మెరకముడిదాం మండ లానికి పోలవరం ప్రాజెక్టు నుండి సాగునీరు తెచ్చేందుకు మంత్రి బొత్స సత్యన్నారాయణ కృషిజరుగుతుందన్నారు. నరసయ్యపేటకు ఈ నాలుగేళ్లు కాలంలో రూ.2 కోట్లు 83 లక్షలలు లబ్దిదారుడు ఖాతాలో జామచేయటం జరి గిందన్నారు. గ్రామానికి 17 ఇల్లులు మంజూ రు జరిగిందన్నారు. అలాగే ఇంటింటికీ కుళాయి పాయింట్లు వేయటం జరిగిందన్నారు. ప్రతపక్షాలు మాటలు నమ్మవద్దని తెలిపారు. కార్యక్రమం లో సర్పంచ్ పి అప్పలనారాయణ, మండల వైసీపీ నాయకులు టి వేణుగోపాలరావు, కె వెంకటరావు, ఎస్ రమణరాజు, పి కృష్ణమూర్తి, టి చంద్రశేఖర్, ఎస్ శ్రీనివాసరావు, గర్భాం సర్పంచ్ గాబ్రియేలు, తహసీల్దార్ పి విజయ్ భాస్కర్, ఎం పి డి ఓ రత్నం, సర్పంచ్ లు ఎం పి టి సి లు, అన్ని శాఖలు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

గొలుగువలస ఎంపీపీ స్కూల్ తనిఖీ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో గురువారం గొలుగువలస ఎంపీపీ స్కూల్ ను ఎంపీడీవో ఎస్ రామకృష్ణ తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో విద్యార్థుల హాజరు, స్టాక్ రిజిస్టర్లు, మరియు జగనన్న గోరుముద్ద పథకం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మమేకమవడం జరిగింది. విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలని, మెనూ ప్రకారం మాత్రమే జగనన్న గోరుముద్ద అందించాలని, ఇంచార్జ్ ఉపాధ్యాయులకు సూచించారు. సచివాలయం పరిధిలో ఉన్న స్కూల్స్, అంగన్వాడి కేంద్రాలు, నిరంతరం తనిఖీచేయాలని, సక్రమంగా చూడవలసిన బాధ్యత మహిళ సంరక్షణ కార్యదర్శి కి ఆదేశించారు. ఈయనతో ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్వైజర్, పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

మహిళ మెడలో బంగారు పుస్తెలతాడు చోరీ

విశాలాంధ్ర-బెలగాం : జిల్లా పోలీస్ కార్యాలయానికి కూత వేటు దూరంలో మార్నింగ్ వాకింగ్ చేస్తున్న మహిళ మెడలో నుండి దుండగుడు బంగారు పుస్తెలతాడు తెంపుకొని పారిపోయిన సంఘటన గురువారం వేకువ జామున చోటు చేసుకుంది. పార్వతీపురం పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పార్వతీపురం మున్సిపాలిటీ వైకేయం కాలనీకి చెందిన జవ్వాది మాధురి తెల్లవారు జామున నాలుగు గంటల ప్రాంతంలో వాకింగ్ చేస్తూ పువ్వులు కోస్తూ ఉండగా గుర్తు తెలియని దుండగుడు వెనకనుండి వచ్చి మెడలో ఉన్న తులంన్నర పుస్తెలతాడు తెంపుకొని పారిపోయాడు. ఆమె పిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ దినకర్ తెలిపారు.

బాలికల ఎన్సిసి కి 41 మంది ఎంపిక

విశాలాంధ్ర-కురుపాం: కురుపాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గురువారం ఎన్.సి.సి బాలికల ఎంపిక నిర్వహించారు.. మొత్తం 41 మంది విద్యార్థులు సెలెక్ట్ కాబడినారు. సెలక్షన్ లో భాగంగా విద్యార్థునులకు పరుగు పందెం, శారీరక దారుఢ్య పరీక్ష నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి శంకర్రావు, బాయ్స్ & గర్ల్ ఎన్సిసి బి భుజంగరావు కె.అరుణ జ్యోతి.హవాల్దర్ శ్రీనివాస్, లక్ష్మణరావు, దల్బీల్ సింగ్ ప్రధానోపాధ్యాయులు టి.శంకర్రావు ,ఉపాద్యాయులు పాల్గొన్నారు.

చీపురుపల్లి మండలంలో కలెక్టర్ పర్యటన

విశాలాంధ్ర-చీపురుపల్లి: మండలంలో చీపురుపల్లి మండలం రామలింగాపురం గ్రామంలో కలెక్టర్ పర్య టించారు. నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్నెస్ సెంటర్లను పరిశీలించారు. త్వరగా నిర్మాణాన్ని పూర్తి చేసి, ప్రారంభించాలని ఆదేశించారు. ప్రస్తుత గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. పాఠశాలల్లో విద్యార్థుల చేరికలపై ఆరా తీశారు. శతశాతం చేరికలు జరగాలని, దీనిపై సచివాలయ సిబ్బంది, అధికారులు ప్రత్యేక దృష్టిపెట్టాలని ఆదేశించారు. మండలంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియపై తాశిల్దార్ కార్యాలయంలో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. మండలంలోని 32 గ్రామాల్లో రీసర్వే ప్రక్రియపై గ్రామాలవారీగా ప్రశ్నించారు. ఆశించినంత వేగంగా సర్వే జరగడం లేదని అసంతృప్తిని వ్యక్తం చేశారు. గతంలో చేసిన తప్పులు పునరావృతం కాకుండా చూడాలని, సర్వేని త్వరగా పూర్తి చేసి, స్టోన్ ప్లాంటేషన్ చేయాలని తాశిల్దార్ను ఆదేశించారు. ప్రణాళికా బద్ధంగా ప్రతీ గ్రామంలో పూర్తిస్థాయిలో ప్రక్రియ నిర్వహించాలని, నిర్దిష్ట కాలపరిమితిని నిర్ణయించుకొని పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ మండల పర్యటనలో ఆర్డిఓ ఎం.అప్పారావు తోబాటు, తాశిల్దార్ ఎం.సురేష్, ఎంపిడిఓ కె.రామకృష్ణరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

4 రోజులు నీటి సరఫరాకు అంతరాయం : ఎంఈ



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లకు కుళాయిల ద్వారా నీటి సరఫరాకు అంత రాయం కలగనుందని,. ముషిడిపల్లి రక్షిత మంచి నీటి పథకం నుంచి విజయనగరానికి మంచి నీటి సరఫరా చేసే పైప్ లైన్ల ను అనుసం ధానం చేసే పనులను చేపట్టనున్న నేపథ్యంలో నాలుగు రోజులు పాటు నీటి సరఫరాకు ఆటంకం కలగనుందని మున్సిపల్ ఇంజినీర్ కె.శ్రీనివాసరావు తెలిపారు.గురువారం సాయంత్రం ఇంజినీరింగ్ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేషనల్ హైవే అథారిటీస్ ఆధ్వర్యంలో కొర్లాం జంక్షన్ నుంచి గొట్లాం వరకు నూతనంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడంతో ఆ మార్గంలో పైప్ లైన్లు కు అనుసంధానం చేసే ప్రక్రియను విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ యంత్రాంగం చేప ట్టనుందన్నరు.ఇందులో భాగంగా ఈ నెల 1వ తేదీ(శుక్రవారం నుంచి 4వ తేదీ వరకు నగరంలోని 37, 38, 38, 39, 40, 41, 43, 44, 46, 47 డివిజన్ల పరిధిలోని ప్రాంతాలకు కుళాయిల ద్వారా కాకుండా ప్రత్యామ్నాయంగా వాటర్ ట్యాంక్ ల ద్వారా నీటి సరఫరా చేయనున్నట్లు తెలిపారు. పైప్ లైన్ల అనుసంధానం పనులు పూర్తి చేసి 5వ తేదీ నుంచి యథావిధిగా కుళాయిల ద్వారా మంచి నీటి సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఆయా డివిజన్లకు చెందిన ప్రజలు అంతరాయానికి సహకరించి ప్రత్యామ్నాయంగా ట్యాంకర్ల ద్వారా సరఫరా చేసే నీటిని సద్వినియోగంచేసుకోవాలని కోరారు. విలేకర్ల సమావేశంలో డీఈ అప్పారావు పాల్గొన్నారు.